



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## ఉత్తర ఒడిశాలో వాయుగుండం


- ఉత్తరాంధ్ర తీరప్రాంత ప్రజలు అప్రమత్తం
- మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరిక

- వివరాలు 3 లో..



హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణను ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరామర్శించారు. ఏఐజీ ఆసుపత్రికి వచ్చిన సీఎం.. బాలకృష్ణ ఆరోగ్యపరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కాకినాడ పోర్టులో సినిమా చిత్రీకరణ సందర్భంగా బాలకృష్ణ గాయపడిన విషయం తెలిసిందే. ఎడమ మోకాలి చుట్టూ ఉన్న కణజాలాల్లోకి రక్తం చేరడం, వాపు ఉన్నట్టు గుర్తించిన వైద్యులు.. విజయవంతంగా సర్జరీ పూర్తి చేశారు. శస్త్ర చికిత్స అనంతరం ఆసుపత్రిలో కోలుకుంటున్న బాలకృష్ణను సీఎం పరామర్శించారు.

# ఇష్టంగా పనిచేయాలి!




- స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలూ గెలవాలి
- ఎన్నికలప్పుడు.. ఇంటింటికి వెళ్లి ఓట్లు అడిగాం
- ఇప్పుడు.. ప్రతి గడపకు వెళ్లి అభివృద్ధిని వివరిద్దాం
- ఇచ్చిన హామీల అమలును విశదీకరించండి..
- రాష్ట్రానికి కూటమి పాలన ఎంత అవసరమో వివరించండి
- పార్టీ ముఖ్యనేతలు, ప్రజా ప్రతినిధులతో సీఎం చంద్రబాబు
- రెండేళ్ల పాలనపై నేటినుంచి ఇంటింటి ప్రచారం
- ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలపై టెలికాన్ఫరెన్స్‌లో దిశానిర్దేశం
- 45 రోజుల పాటు డోర్ టు డోర్ కాంపెయిన్‌లో టీడీపీ

2

## ఎల్‌నినోపై సమగ్ర కార్యాచరణ



- క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ప్రత్యామ్నాయ పంటలు, విత్తన ప్రణాళిక అవసరం
- రౌండ్ ద క్లాక్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- రైతులకు నిరంతరం సూచనలు అందించాలి
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశం

- వివరాలు 3 లో..

## ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి



- సభకు భారీగా జనసమీకరణ చేయాలి
- హోంమంత్రి వంగలపూడి అనిత
- భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవ ఏర్పాట్లపై మంత్రులు, అధికారులతో సమీక్ష

5

## నేరడి బ్యారేజీకి రూ.641 కోట్లు

- పరిపాలనా అనుమతులు మంజూరుచేస్తూ
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- మంత్రి అచ్చెన్నాయుడు కృషి ఫలితం
- వంశధార ఫేజ్-2 పనుల్లో కీలక ముందడుగు

3



## నేటి నుంచి 'ఇంటింటికి తెలుగుదేశం'




- రెండేళ్ల పాలనలో విజయాలపై ప్రచారం
- టీడీపీ శ్రేణులు విజయవంతం చేయాలి
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

- వివరాలు 2 లో..

## సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు ఆర్థిక భరోసా

- ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
- మంత్రి కొల్లు రవీంద్ర పిలుపు

4



## అమరావతిలో ప్రగడ కోటయ్య స్మృతివనం



- ఆయన స్ఫూర్తితో చేనేత రంగ అభివృద్ధి
- త్వరలో ఆప్కో, చేనేత సహకార ఎన్నికలు
- అర్హులందరికీ నేతన్న సేవలో సాయం
- 7న జాతీయ చేనేత దినోత్సవంలో ప్రారంభం
- గత ప్రభుత్వంలో వారిని జగన్‌రెడ్డి మోసగించారు
- బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత
- చీరాలలో ఘనంగా ప్రగడ కోటయ్య జయంతి

4

## మేస్త్రిగా మారిన మంత్రి నిమ్మల



- శ్మశాన వాటికలో శ్రమదాన పనులు
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు
- పెనుమదం గ్రామం ఐక్యతగా ఏకతాటిపై.
- రూ.80 లక్షలతో సుందరవనంగా అభివృద్ధి

- వివరాలు 4 లో..

# ఇష్టంగా పనిచేయాలి!

- స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలూ గెలవాలి
- ఎన్నికలప్పుడు.. ఇంటింటికి వెళ్లి ఓట్లు అడిగాం
- ఇప్పుడు.. ప్రతి గడపకు వెళ్లి అభివృద్ధిని వివరిద్దాం
- ఇచ్చిన హామీల అమలును విశదీకరించండి..
- రాష్ట్రానికి కూటమి పాలన ఎంత అవసరమో వివరించండి
- పార్టీ ముఖ్యనేతలు, ప్రజా ప్రతినిధులతో సీఎం చంద్రబాబు
- రెండేళ్ల పాలనపై నేటినుంచి ఇంటింటి ప్రచారం
- ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలపై టెలికాన్ఫరెన్స్‌లో దిశానిర్దేశం
- 45 రోజుల పాటు డోర్ టు డోర్ కాంపెయిన్‌లో టీడీపీ



అమరావతి (చైతన్య రథం): నాటి ప్రభుత్వ విధ్వంస పాలనతో విసిగిపోయి.. కూటమిపై నమ్మకంతో గత సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు చారిత్రక విజయాన్ని అందించారు. ఆ బాధ్యతను విస్మరించకుండా.. కూటమి సాధించిన విజయాలు, ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న విధానాన్ని ప్రతి గడపకూ ఇష్టంగా ప్రచారం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. సోమవారం నుంచి 45రోజులపాటు టీడీపీ డోర్ టు డోర్ కాంపెయిన్ మొదలవుతున్న నేపథ్యంలో పార్టీ ముఖ్యనేతలు, ప్రజా ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. చేపట్టిన కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా ఎలా ముందుకు తీసుకువెళ్లాల్లో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

**94 శాతం స్ట్రైక్ రేట్‌తో చారిత్రక విజయం**

గడచిన ఎన్నికల్లో ప్రజలు కూటమికి చారిత్రాత్మకమైన విజయాన్ని అందించారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. సీట్లలో 94 శాతం స్ట్రైక్ రేట్‌తో 57 శాతం ఓట్లు సాధించగలిగామని, నాటి ప్రభుత్వం చేసిన ఘోర తప్పిదాలు, విధ్వంసంవల్ల గొడ్డలి పార్టీ 151 సీట్లనుంచి కేవలం 11 సీట్లకు పడిపోయిందని వివరించారు. టీడీపీ సహా కూటమి పార్టీలు చేసిన పోరాటాలు, ఎన్నికల్లో అనుసరించిన వ్యూహాల ఫలితంగా మంచి మెజార్టీలు సాధించగలిగామని, ప్రజలకు ఉపయోగపడేలా పాలన చేపడుతున్నామని, నిరంతరం ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

**స్థానిక ఎన్నికల్లో సంపూర్ణ విజయమే లక్ష్యం**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలూ గెలవాలని సీఎం పిలుపునిచ్చారు. టీడీపీ సహా కూటమి పార్టీల అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బూత్ కన్వీనర్లు సహా వివిధ పార్టీ హోదాల్లో పని చేసిన వారు బాధ్యతతో పని చేయాలని సూచించారు. కష్టంతో కాకుండా ఇష్టంతో పని చేయాలని, ప్రజలు, కార్యకర్తలతో సన్నిహితంగా ఉండాలన్నారు. "నాకు కావాల్సింది అనుచరులు కాదు.. పార్టీకి నాయకులు కావాలి" అని స్పష్టం చేసిన చంద్రబాబు, సమస్యలకు పరిష్కారం చూపగలిగే నైపుణ్యాలను అలవర్చుకోవాలని, లీడర్‌షిప్ క్వాలిటీ పెంచుకోవాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

**హామీల అమలుపై ఇంటింటికీ వివరణ**

ఎన్నికల సమయంలో ఇంటింటికి వెళ్లి ఓట్లేయాలని కోరుతూ హామీలను వివరించామని, అదేవిధంగా ఇప్పుడు కూడా ప్రతి ఇంటికి వెళ్లి తాము ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న తీరును వివరించాలని సీఎం సూచించారు. ప్రజలు ఏమైనా అనుమానాలు వ్యక్తం చేస్తే వాటిని నివృత్తి చేయాలని, వారికి అర్థమయ్యేలా వివరించాలని పేర్కొన్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా పార్టీ యంత్రాంగం మొత్తం ఈ అవుట్‌రీచ్ కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు.

**జాగ్రత్తగా ముందుకు సాగాలని సూచన**

కూటమి మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, అయితే ఏమరుపాటు వద్దని సీఎం హెచ్చరించారు. ప్రజలకు నచ్చని, వారు మెచ్చని పనులు చేయకూడదని, రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం కచ్చితంగా కొనసాగాల్సిందేనని ఇది ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. యువత సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలతో పాటు, ప్రతిపక్షం యువతను ఏవిధంగా నిర్వీర్యం చేసిందనే అంశాలను వివరించాలని, యువత భవితకు, వాళ్ల ఆలోచనలకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పేర్కొన్నారు.

**ప్రతిపక్షంపై విమర్శలు**

డబ్బులు ఉన్నాయని, ఎలాగైనా గెలుస్తామనే ధీమాతో గొడ్డలి పార్టీ వ్యవహరించిందని, కేవలం డబ్బులతోనే ప్రజాభిమానాన్ని పొందలేమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 2024 ఎన్నికలతో పాటు ఇటీవల జరుగుతున్న రాజకీయ పరిణామాలను గమనించాలని, గొడ్డలి పార్టీ విధానాలు, తప్పుడు పద్ధతులను ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు. ఘోర ఓటమి చెందినా ఇప్పటికీ సమాజంలో చిచ్చును రాజేస్తోందని, ఆ గొడ్డలి పార్టీ విధ్వంసకర విధానాలను ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని పేర్కొన్నారు. ప్రజలతో నిత్యం ఇంటరాక్ట్ అయితే గొడ్డలి పార్టీ కుట్రలను ఎక్స్‌పోజ్ చేయవచ్చని, నిరంతరం ప్రజల్లో ఉండడాన్ని బాధ్యతగా తీసుకోవాలని, ఇది అగ్రస్థాయినుంచి క్షేత్రస్థాయి నేతల వరకు అందరికీ వర్తిస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## పోరాటయోధుడు ప్రగడ

### జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నివాళి



అమరావతి (చైతన్య రథం): ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, మాజీ పార్లమెంటు సభ్యులు, చేనేత కార్మికుల హక్కుల కోసం పోరాడిన ప్రగడ కోటయ్య జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘన నివాళి అర్పించారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "గుంటూరు జిల్లా నిడుబ్రోలు గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన కోటయ్య కొట్లాది చేనేత కార్మికులకు ఆరాధ్యుడయ్యారు. ఆయన జయంతి సందర్భంగా.. చేనేత రంగ పితామహుడికి ఘన నివాళి" అని పేర్కొన్నారు.

**ప్రగడ సేవలు నిరుపమానం: లోకేష్**

చేనేత పితామహుడు ప్రగడ కోటయ్య జయంతి సందర్భంగా విద్యా, ఐటీ మంత్రి నారా లోకేష్ ఘన నివాళి అర్పించారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "స్వాతంత్ర్య ఉద్యమంలో విశేష పాత్ర పోషించడంతోపాటు చేనేత రంగ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా చివరిశ్వాస వరకు కృషిచేశారు. చేనేత సహకార సంఘాల ఏర్పాటులో ఆయన సేవలు నిరుపమానం. చేనేత పరిశ్రమ పరిరక్షణకు అనేక ఉద్యమాలు నిర్వహించి ప్రజాబంధుగా పేరు గడించిన ప్రగడ కోటయ్య జయంతిని ప్రజా ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది. ప్రగడ కోటయ్య నిస్వార్థమైన సేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం" అని పేర్కొన్నారు.

## కార్గిల్ వీర సైనికులు తరతరాలకు స్ఫూర్తిదాతలు:

### సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా.. తమ అసాధారణ ధైర్యసాహసాలతో భారతదేశ విజయాన్ని సాధించిన వీర సైనికులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎక్స్‌లో పోస్టు పెడుతూ.."దుర్భేద్యమైన భూభాగం, అంతులేని ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటానికి వీర సైనికులు దృఢంగా నిలబడ్డారు.వారిమహోన్నత త్యాగం, సాటిలేని వీరత్వం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి,దేశభక్తికి, జాతీయ గర్వానికి శాశ్వత చిహ్నంగా నిలుస్తున్నాయి" అని పేర్కొన్నారు.

## నేటి నుంచి 'ఇంటింటికి తెలుగుదేశం'

- రెండేళ్ల పాలనలో విజయాలపై ప్రచారం
- టీడీపీ శ్రేణులు విజయవంతం చేయాలి
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



అమరావతి(చైతన్యరథం): ఎన్డీయే ప్రభుత్వం కొలువుదీరి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలపై విస్తృత ప్రచారం చేపట్టాలని పార్టీ శ్రేణులకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నామని తెలిపారు. ఈ ప్రజా చైతన్యయజ్ఞం రాబోయే 45 రోజులపాటు నిర్విరామంగా కొనసాగనుందని వివరించారు. సూపర్-6 హామీల అమలు, మహిళలు, రైతులు, యువత, విద్యార్థులకు అందిన లబ్ధిని ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఒకే రాజధాని అభివృద్ధి వికేంద్రీకరణ, ఉత్తరాంధ్ర, రాయలసీమలో జరుగుతున్న అభివృద్ధిని వివరించి గత ప్రభుత్వ విధ్వంసక పాలనకు, ఎన్డీయే ప్రభుత్వ అభివృద్ధి పాలనకు మధ్య ఉన్న తేడాను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి. ప్రజల సమస్యలు, సూచనలు నమోదు చేసి వాటి పరిష్కారానికి పార్టీ, ప్రభుత్వం తరఫున చర్యలు తీసుకునేలా కృషి చేయాలని సూచించారు.గత ఏడాది 'సుపరిపాలన తొలిఏడాది'పేరుతో విజయవంతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన మాదిరిగానే ఈ రెండో ఏడాదిలోనూ రెండేళ్ల సుపరిపాలనలో చేసిన అభివృద్ధిని క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లాలని పార్టీ నాయకులు, కార్యకర్తలను కోరారు. కేంద్ర ప్రభుత్వం సహాయం, మిత్రపక్షాల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ప్రగతి, అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ తీసుకువెళ్లాలని పిలుపు నిచ్చారు. ప్రతిఒక్క టీడీపీ నాయకుడు, కార్యకర్త ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు.

చైతన్యరథం

# ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణ

- క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ప్రత్యామ్నాయ పంటలు, విత్తన ప్రణాళిక అవసరం
- 24x7 ఎల్‌నినో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి
- రైతులకు నిరంతరం సూచనలు అందించాలి
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశం

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల ప్రభావంతో వర్షపాతం లోటు కొనసాగుతున్న నేపథ్యంలో ఎల్‌నినో పరిస్థితులను నిరంతరం నిశితంగా పర్యవేక్షిస్తూ రైతుల పంటలను రక్షించేందుకు సమగ్ర కార్యాచరణ అమలు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారు లను ఆదేశించారు. వ్యవసాయ, అనుబంధ శాఖల క్షేత్రస్థాయి అధికారులతో ఆదివారం వెబినార్ సమావేశంలో పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షపాతం పరిస్థితులకు అనుగుణంగా జిల్లాస్థాయి రైతులకు సూచనలు, ప్రత్యామ్నాయ విత్తనాల ప్రణాళిక, దశలవారీ పంటల అత్యవసర ప్రణాళిక చర్యలను ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అంచనా వేసిన 8,489 రైతు సేవా కేంద్రాల్లో 688 మండలాల్లో 1,357 రైతు సేవా కేంద్రాలు, 168 మండలాలు అధిక ప్రమాద స్థాయిలో ఉన్నాయని వివరించారు. ప్రత్యామ్నాయ పంటల సాగును మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మొదటి దశలో జూలై 31 నాటికి ప్రధానంగా అనంతపురం, కర్నూలు, మార్కాపురం ప్రాంతాల్లోని 1.78 లక్షల హెక్టార్లకు 26,950 క్వింటాళ్ల విత్తనాలు అవసరమని తెలిపారు. రెండో దశలో ఆగస్టు 15 నాటికి 21 జిల్లాల్లోని 429 మండలాల్లో 4.78 లక్షల హెక్టార్లకు అదనంగా 95,838 క్వింటాళ్ల విత్తనాలు అవసరమని చెప్పారు. అవసరమైన విత్తనాలను సకాలంలో రైతులకు అందు బాటులో ఉంచాలని ఆదేశించారు. జిల్లా పరిపాలన, వ్యవసాయ అనుబంధ శాఖలు, శాస్త్రవేత్తలు, జిల్లా ఇన్‌చార్జి మంత్రులు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రత్యేక జిల్లా సమీక్ష, సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. రైతుల వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రాంతాలవారీ ప్రత్యేక సూచనలను క్రమం తప్పకుండా రైతులకు పంపించాలని తెలిపారు. జిల్లా వ్యవసాయ అత్యవసర ప్రణాళికలకు అనుగుణంగా డీఏఏ టీటీసీ లు, కేవీకేలు, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలతో సంప్రదించి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిం చాలని సూచించారు. నిర్ణీత గడువులోగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, పునర్వ్యవస్థీకరించిన



వాతావరణ ఆధారిత పంట ల బీమా పథకాల్లో అత్యధిక సంఖ్యలో రైతులు నమోదు అయ్యేలా చూడాలని ఆదేశించారు. జిల్లా ప్రత్యేక రైతు సూచనలను విస్తృ తంగా తెలియజేయడానికి ఐసీసీ హెల్ప్‌లైన్ 155251, టెలివి జన్, రేడియో, పత్రికలు, సామాజిక మాధ్యమాలు, ఐవీ ఆర్ఎస్/ఎస్ఎంఎస్, వాట్సాప్, రైతు సేవా కేంద్రాల ద్వారా విస్తృ త రైతు సమాచార ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు.

**ఎల్‌నినో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

అన్ని జిల్లాలు, మండలాలు, రైతు సేవా కేంద్రాల్లో మిషన్ విధా నంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ రాష్ట్ర ఎల్‌నినో పంట రక్షణ మిషన్‌ను ప్రారంభించాలని ఆదేశించారు. వాతావరణం, ఉపగ్రహ సమాచారం, నీటి లభ్యత, క్షేత్రస్థాయి సమాచారాన్ని సమీకరించే విధంగా 24x7 రాష్ట్ర ఎల్‌నినో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సలహాలతో ప్రతి రైతు సేవా కేంద్రంలో రైతు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. స్థానిక పంటల విధానం, నేల రకం, వర్షపాతం, నీటిపారుదల, భూగర్భ జలాల లభ్యత ఆధారంగా వరి నుంచి అనువైన ఆరుతడి పంటల కు మారేలా ప్రతి రైతు సేవా కేంద్రానికి ప్రత్యేక పంటల సూచ నలు జారీ చేయాలని తెలిపారు.

**పంటల బీమా నమోదుపై అవగాహన కల్పించాలి**

ఖరీఫ్-2026లో నోటిఫై చేసిన వరి మినహా అన్ని పంటలకు పంటల బీమా -పీఎంఎఫ్‌బీవై, ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్ కింద నమోదు చేసుకునేందుకు జూలై 31 గడువుగా పేర్కొన్నారు. వరి పంటకు ఆగస్టు 15 వరకు ఉందని చెప్పారు. అర్హులైన రైతులు గరిష్ట సంఖ్యలో నమోదు అయ్యేలా అవగాహన కల్పించాలని ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, డైరెక్టర్ మంజీర్ జిలాని, రైతు సాధికారిక సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, 28 జిల్లాల డీఏవోలు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## చిన్నారి ఆరోగ్యంపై మంత్రి సత్యకుమార్ చొరవ



- వైద్యుల సిఫార్సులతో హైదరాబాద్‌కు తరలింపు
- బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్సకు చర్యలు
- తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యం చెప్పిన మంత్రి
- ఎన్టీఆర్ వైద్యసేవ కింద ఉచిత వైద్యానికి ఆదేశాలు
- మరో రెండు రోజుల్లో శస్త్రచికిత్సకు ఏర్పాట్లు

అమరావతి(చైతన్యరథం): అన్నమయ్య జిల్లా ములకలచెరువుకు చెందిన ఆరేళ్ల చిన్నారి ఎస్.చంద్రిక చికిత్స విషయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లోని బసవ తారకం ఇండో అమెరికన్ ఆసుపత్రిలో చేరిన బాలికను ఆదివారం పరామర్శించి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. చంద్రికకు రెండురోజుల్లో శస్త్ర చికిత్స ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున జరగనుంది. ఈనెల 4న చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై సమాచారం అందిన వెంటనే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను మంత్రి అప్రమత్తంచేశారు. చిన్నపిల్లల వైద్య నిపుణులు, నేత్ర వైద్యులు తదితరులతో కూడిన బృందాన్ని నేరుగా ఆమె ఇంటికి పంపించి పరీక్షలు చేయించా రు. బాలిక లక్షణాలు, కుటుంబ వైద్యచరిత్ర ను పరిశీలించిన వైద్యులు ప్రాథమికంగా లిజెరోడెర్మా పిగ్మెంటోసమ్ అనే అరుదైన జన్యుపరమైన వ్యాధి అయి ఉండొచ్చని అభి ప్రాయపడటంతో మంత్రి ఆదేశాల మేరకు ప్రత్యేక అంబులెన్స్‌లో వెంటనే తిరుపతి రుయా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ కంటి సమీపంలో ఉన్నగాయం,వాపు పై బయాప్సీతోపాటు ఇతర వైద్య పరీక్షలు చేశారు. అనంతరం మరింత ఉన్నతస్థాయి చికిత్స అవసరమని వైద్యులు సూచించడం తో హైదరాబాద్‌కు తరలించారు. చికిత్సకు సంబంధించిన ఇతర అవసరాల కోసం మంత్రి ఆర్థికసాయం అందించారు. పౌష్టి కాహార కిట్‌ను అందజేశారు. అనంతరం తల్లిదండ్రులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.

## నేరడి బ్యారేజీకి రూ.641 కోట్లు

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- మంత్రి అచ్చెన్నాయుడు కృషి ఫలితం
- వంశధార ఫేజ్-2 పనుల్లో కీలక ముందడుగు
- కేంద్ర మంత్రి, సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు



శ్రీకాకుళం(చైతన్యరథం): సిక్కోలు ప్రజల దశాబ్దాల స్వప్నమైన నేరడి బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. వంశధార ప్రాజెక్టు రెండో విడత కింద నేరడి బ్యారేజీ, దాని అనుబంధ నిర్మాణ పనులకు రూ. 641.10 కోట్ల అంచనా వ్యయంతో పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ జలవనరుల శాఖ జీవో (జీవో ఆర్‌టీ సంఖ్య 432) జారీ చేసింది. భూసేకరణ, పునరావాస ఖర్చులన్నీ కూడా ప్రభుత్వం మంజూరు చేసిన ఈ నిధుల పరిధిలోనే పూర్తి చేయా లని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. సిక్కోలు రైతాంగాన్ని సస్య శ్యామ లం చేయడమే ధ్యేయంగా వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చె న్నాయుడు చేసిన కృషి వల్లే నిధుల విడుదల జరిగింది. దశాబ్దా లుగా నేరడి కల తీరని శాపంగా మారిన వేళ ఈ ప్రాజెక్టును మళ్లీ పట్టాలెక్కించేందుకు ఆయన ఎంతో కృషిచేశారు. పొరుగు రాష్ట్రం తో ముడిపడి ఉన్న అంతర్రాష్ట్ర సమస్యలు, ట్రిబ్యునల్ తీర్పుల చిక్కుముడులను విప్పడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వారధిలా నిలిచి అడ్డంకులను తొలగించడంలో కీలక పాత్ర పోషించారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో కలిసి పట్టు వదలకుండా అనుసరించిన వ్యూహాత్మక అడుగులతోనే ఈ చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృత మైందని మంత్రి అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే ఈ స్వప్నం సాకారమైందన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఒక కీలక సాగునీటి ప్రాజెక్టుకు ఇన్ని నిధులు మంజూరు చేయించడం మంత్రి అచ్చెన్నాయుడికి జిల్లా నీటిపారుదల రంగంపై ఉన్న చిత్తశుద్ధికి, ప్రజా శ్రేయస్సుకు నిదర్శనమని స్థానిక రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తోంది.

**రెండేళ్లలో పూర్తి చేసేలా కార్యాచరణ**

నేరడి బ్యారేజీ నిర్మాణం పూర్తయితే వంశధార జలాలను సమగ్రంగా వినియోగించుకునే అవకాశం ఏర్పడుతుందని, తద్వారా శ్రీకాకుళం జిల్లాలో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగు తుందని మంత్రి తెలిపారు. నిర్దేశిత ప్రణాళిక ప్రకారం రాబోయే రెండేళ్ల వ్యవధిలోనే నిర్మాణాన్ని పూర్తి చేసి వంశధార జలాలను చివరి ఆయకట్టు వరకు అందించి జిల్లాను ధాన్య భాండాగారంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

## ఉత్తర ఒడిశా ప్రాంతంలో వాయుగుండం

- ఉత్తరాంధ్ర తీరప్రాంత ప్రజలు అప్రమత్తం
- మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరిక

అమరావతి(చైతన్యరథం): వాయువ్య బంగాళాఖాతం దానికి ఆనుకుని ఉన్న ఉత్తర ఒడిశా-పశ్చిమబెంగాల్ తీర ప్రాంతాలపై ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడిందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది వాయువ్య దిశగా కదులుతూ రాబోయే 24 గంటల్లో తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని తెలిపారు. సోమవారం ఉదయం/మధ్యాహ్నంలోపు పారాదీప్ - సాగర్ ద్వీపా ల మధ్య ఉత్తర ఒడిశా, పశ్చిమబెంగాల్ తీరాలను దాటే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో ఉత్తరాంధ్ర తీరం వెంబడి గంటకు 55-65 కిమీ వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సముద్రం అలజడిగా ఉండి అలలు ఎగసిపడే సూచనలు ఉన్నాయన్నారు. ఏడు మీటర్ల కంటే తక్కువ వెడల్పు ఉన్న పడవలు ఉపయో గించడం సురక్షితం కాదని సూచించారు. మత్స్యకారులు బుధవా రం వరకు సముద్రంలో వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. తీరప్రాంత ప్రజలు, మత్స్యకారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# అమరావతిలో ప్రగడ కోటయ్య స్మృతివనం

- ఆయన స్ఫూర్తితో చేనేత రంగ అభివృద్ధి
- త్వరలో ఆప్కో, చేనేత సహకార ఎన్నికలు
- అర్హులందరికీ నేతన్న సేవలో సాయం
- 7న జాతీయ చేనేత దినోత్సవంలో ప్రారంభం
- గత ప్రభుత్వంలో వారిని జగన్‌రెడ్డి మోసగించారు
- నేడు వైసీపీ కార్యకర్తలకు నేతన్న నేస్తం నిధులు
- బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత
- చీరాలలో ఘనంగా ప్రగడ కోటయ్య జయంతి



చీరాల/బాపట్ల(చైతన్యరథం): త్వరలో చేనేత సహకార సంఘాలతోపాటు ఆప్కో ఎన్నికలు కూడా నిర్వహించనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ప్రకటించారు. అర్హులైన నేతన్నలందరికీ నేతన్న సేవలో పథకం కింద రూ.25వేల ఆర్థిక సాయం అందించనున్నట్లు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం అనర్హు లకు కూడా నేతన్న నేస్తం పేరుతో ఆర్థిక సాయమందించిందని మండిపడ్డారు. ప్రజాబంధు ప్రగడ కోటయ్య జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చీరాలలోని పద్మశాలీ కళ్యాణ మండపంలో ప్రగడ కోటయ్య రాష్ట్రస్థాయి జయంతి వేడుకలు ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, ఎమ్మెల్సీ పోతుల సునీత, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖారాణి, బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు. సభలో మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి ప్రజాబంధు ప్రగడ కోటయ్య చేసిన సేవలు గుర్తు చేశారు. నేతన్నల సమస్యల పరిష్కారానికి ప్రగడ కోటయ్య తుది శ్వాస విడిచేవరకూ పోరాడారు. ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీ, రాజ్యసభ సభ్యునిగా చట్టసభల్లో చేనేతల వాణిని వినిపించారు. నాలుగు చేనేత సత్యాగ్రహాలను నిర్వహించిన పోరాటయోధుడని కొనియాడారు. ఆనాటి ప్రధాని జవహర్ నెహ్రూతో చీరాల స్పిన్నింగ్ మిల్లుకు శంకుస్థాపన చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రగడ కోటయ్య స్ఫూర్తితో అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారనారు. ప్రజాబంధు కోటయ్య సేవలను భావి తరాలకు తెలియజేయాలన్న ఉద్దేశంతో ఆయన జయంతిని సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ రాష్ట్ర పండుగగా నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేశారన్నారు. చీరాలలో ప్రగడ కోటయ్య రాష్ట్రస్థాయి జయంతిని నిర్వహించడం గర్వంగా ఉందన్నారు.

**త్వరలో ఆప్కో సహా చేనేత సహకార సంఘాల ఎన్నికలు**

రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్ని తెలిపారు. త్వరలోనే చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టా మన్నారు. తరువాత ఆప్కో ఎన్నికలు నిర్వహించాలని ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. చేనేత సహకార సంఘాల బకా యిలను సైతం చెల్లిస్తూ వస్తున్నామని తెలిపారు. రానున్న జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు కూడా చీరాలలోనే నిర్వహించే అవకా శముందని వెల్లడించారు. అమరావతిలో రూ.10 కోట్లతో ప్రగడ కోటయ్య స్మృతివనం ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.

**అర్హులందరికీ 'నేతన్న సేవలో...'**

చేనేతలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నది సీఎం చంద్రబాబు ఆలోచన. ఒకవైపు చేనేత రంగ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూనే..వ్యక్తిగతంగా నేతన్నలకు ఆర్థిక చేయూతనివ్వా లన్నది ఆయన సంకల్పం. దీనిలో భాగంగానే పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. 50 ఏళ్లు నిండిన నేతన్నలకు రూ.4 వేల ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తున్నాం. చేనేతలకు పెన్షన్లు అమలుచేసిన ఘనత కూడా సీఎం చంద్రబాబుదే. ఎన్నిక ల్లో హామీ ఇచ్చిన విధంగా ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా ఏటా రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేసే నేతన్న సేవలో పథకానికి శ్రీకారం చుడుతు న్నామని వివరించారు. వచ్చే నెల 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. అర్హులైన నేతన్నలందరికీ వయస్సు సంబంధం లేకుండా నేతన్న సేవలో పథకాన్ని వర్తింపజేస్తామని తెలిపారు.

**చేనేతలకు జగన్ మోసం**

ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ చేనేతలకు తీవ్రంగా మోసగించారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వం నేతన్న నేస్తం పథకాన్ని ఇష్టారాజ్యంగా అమలుచేసిందని విమ ర్శించారు. ఆనాటి టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాల న్నింటినీ రద్దు చేసి కేవలం నేతన్న నేస్తం పథకం మాత్రమే అమ లుచేసిందని మండిపడ్డారు. వైసీపీకి చెందిన ఫేక్ చేనేతలకు కూడా అమలు చేసి ఆర్థిక సాయంతో పాటు పెన్షన్లు అందించిం దని తెలిపారు.

**ప్రగడ కోటయ్య కుటుంబీలకు ఘన సత్కారం**

అంతకుముందు ప్రజాబంధు ప్రగడ కోటయ్య విగ్రహానికి మంత్రి సవిత పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రగడ కోటయ్య తనయుడు వెంకటశేషశయన, కోడలు పద్మావ తి, కుమార్తె, అల్లుడు, ఇతర కుటుంబసభ్యులను ఘనంగా సత్క రించారు. అనంతరం మంత్రి సవితను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేషన్ చైర్మన్లు సందం అబద్ధయ్య, చిలకలపూడి పాపారావు, పలువురు ప్రజాప్రతినిధులు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు జి.ధనుంజయరావు, కూటమి నాయకు లు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో నేతన్నలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు ఆర్థిక భరోసా

**ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి**

**మంత్రి కొల్లు రవీంద్ర పిలుపు**



మచిలీపట్నం(చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రతి పౌరుడికీ మెరుగైన వైద్య సదుపాయాలు అందించే విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశు ద్ధితో పనిచేస్తుందని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నం 39వ డివిజన్‌కు చెందిన చెన్నూరు నాగరాజు లివర్ మార్పిడి చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.6 లక్షల చెక్కును, గుడవల్లి గంగా నాగేంద్రరావు కుమార్తె మోకాలి చికిత్స నిమిత్తం రూ.20వేల చెక్కును కుటుంబసభ్యులకు అందజేశారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 918 మందికి రూ.8,64,48,239 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేసినట్లు చెప్పారు. ఎల్వోసీ ద్వారా కూడా వైద్యం చేయించు కున్న వారికి అండగా నిలిచాం. వైద్య ఆరోగ్య రంగాలకు ప్రభు త్వం భారీగా నిధులు కేటాయించి పేదలకు అండగా నిలుస్తు న్నాం. పేదలకు మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో తాజాగా సంజీవని కార్యక్రమం ప్రారంభించాం. ఎలాంటి చికిత్స తీసుకు న్నా అందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందించి కుటుంబాలకు భరోసాగా ఉంటున్నామని వివరించారు.

ప్రజలకు అండగా నిలుస్తూ అవసరమైన ఆర్థిక భరోసా కల్పించడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## మేస్త్రిగా మారిన మంత్రి నిమ్మల

- శ్మశాన వాటికలో శ్రమదాన పనులు
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు
- పెనుమదం గ్రామం ఐక్యతగా ఏకతాటిపై.
- రూ.80 లక్షలతో సుందరవనంగా అభివృద్ధి



పాలకొల్లు(చైతన్యరథం): గ్రామాభి వృద్ధికి ప్రజల భాగస్వామ్యమే అసలైన బలం అనే సందేశాన్ని పెనుమదం గ్రామం చాటిచెప్పింది. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో పెనుమదం గ్రామ శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు ఆదివారం శ్రీకారం చుట్టారు. పనుల ప్రారంభం అనంతరం మంత్రి స్వయంగా గ్రామస్తు లతో కలిసి శ్రమదానంలో పాల్గొని ఆదర్శంగా నిలిచారు. మంత్రి నిమ్మల ఇచ్చిన పిలుపుకు గ్రామ ప్రజలు విశేష స్పందన కనబరిచారు. గ్రామంలోని దాదాపు ప్రతి ఇంటి నుంచి ఒక్కొక్కరు స్వచ్ఛందంగా వచ్చి పెద్దసంఖ్యలో శ్రమ దానంలో పాల్గొన్నారు. ప్రజలు ఒకే లక్ష్యంతో కలిసి పనులు చేయడం గ్రామంలో అరుదైన ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. శ్రమదాన పనులకు మంత్రి నిమ్మల అన్నీ తానై మేస్త్రిగా మారారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా గ్రామస్తులతో కలిసి కాంక్రీట్ పనుల్లో ఇసుక, కంకర, సిమెంటు గమేళాలను మోశారు.



పెనుమదం శ్మశానవాటిక అభివృద్ధికి మెగా,ఓఎన్జీసీ సీఎస్ ఆర్ నిధుల నుంచి రూ.80లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో శ్మశాన వాటికను కేవలం అంత్యక్రియల స్థలంగా కాకుండా సుందరంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందించారు. అంతర్గత రహదారులు, పచ్చదనం, తాగునీటి సౌకర్యం, విద్యుత్ దీపాలు, విశ్రాంతి మండపాలు, పారిశుధ్య సదుపాయాలు వంటి మౌలికవసతులు కల్పించనున్నారు.

# ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి

- సభకు భారీగా జనసమీకరణ చేయాలి
- హోంమంత్రి వంగలపూడి అనిత
- భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవ ఏర్పాట్లపై మంత్రులు, అధికారులతో సమీక్ష



భోగాపురం(చైతన్యరథం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఆగస్టు 1న అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో ఎయిర్ పోర్టులోని జీఎంఆర్ అడ్మిన్ బ్లాక్‌లో ఆదివారం మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమావేశమై ఏర్పాట్లను సమీక్షించా రు. మంత్రులు వంగలపూడి అనిత, బీసీ జనార్దన్‌రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, నియోజకవర్గాల పరిశీలకులు పాల్గొన్నారు. హోంమంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వంగలపూడి అనిత మాట్లా డుతూ ప్రధానమంత్రి సభకు ఉత్తరాంధ్ర వ్యాప్తంగా భారీగా ప్రజలను సమీకరించాలని సూచించారు. ముఖ్యంగా విజయ నగరం జిల్లాతో పాటు విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా ప్రజాప్రతినిధులు సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. ఉదయం 8 గంటలకే ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళికలు రూపొందిం చాలని సూచించారు.

**వాహన రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు**

మంత్రి, ఫుడ్ కమిటీ చైర్మన్ బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం, స్నాక్స్ అందించేలా ఏర్పా ట్లు చేయాలని చెప్పారు. పార్కింగ్ కోసం తగిన ప్రైవేటు స్థలాలను గుర్తించి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానమంత్రి పర్యటనలో వీవీఐపీ, వీఐపీ, మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక కౌంటర్లు, ప్రత్యేక ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి ఏర్పాటును సమన్వ యంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

**13 వేల మంది బాలికలతో ఘన స్వాగతం**

మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ అల్లూరి సీతారా మరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రధానమంత్రి మోదీకి 13 వేల మంది బాలికలతో అరకు ధింసా గిరిజన నృత్యం ద్వారా ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇందుకోసం అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి 6 వేల మంది, పార్వతీపురం మన్యం జిల్లా నుంచి 5 వేల మంది, పోలవరం ప్రాంతం నుంచి 2 వేల మంది బాలికలు పాల్గొంటారని చెప్పారు. ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్లను సమావేశంలో అధికారులు వివరించారు. ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేసేం దుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రులు సూచించారు. ఈ సమావేశంలో ఉత్తరాంధ్రతో పాటు పలు జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఎయిర్‌పోర్టు అధికారులు పాల్గొన్నారు.

## 13 నుంచి అందుబాటులోకి సీడ్ యాక్సిస్ రోడ్డు



- యుద్ధప్రాతిపదికన ఫేజ్-2, ఫేజ్ 3 స్టీల్ బ్రిడ్జి పనులు
- కరకట్టతో పనిలేకుండా రాజధానికి రాజమార్గం

అమరావతి(చైతన్యరథం): రాజధాని అమరావతి రవాణా వ్యవస్థలో అత్యంత కీలకమైన సీడ్ యాక్సిస్ రోడ్డు(ఈ 3) ప్రధాన భాగం పూర్తి కాబోతోంది. ఎట్టి పరిస్థితుల్లో ఆగస్టు 13 నాటికల్లా రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో శరవేగంతో పనులు సాగుతున్నాయి. ఆగస్టు 15 నాటికి ఫేజ్-2 పనులను, ఫేజ్-3లో భాగమైన స్టీల్ బ్రిడ్జి నిర్మాణాలను పూర్తిచేసి ఉండవల్లి నుంచి దొండపాడు వరకూ రోడ్డును పూర్తిగా అందుబాటులోకి తేవాలని ఏజీసీఎల్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఫేజ్-2 పనులు మొదలై శరవేగంగా జరుగుతున్నాయి. ఫేజ్-3 పనులూ ముమ్మరంగా సాగుతున్నాయి. ఉండవల్లి నుంచి సీడ్ యాక్సిస్ రోడ్డును కలుపుతూ బకింగ్‌హామ్ కెనాల్‌పై బ్రిడ్జి నిర్మా ణం పూర్తయింది. దీనిపై బీటీ రోడ్డు పనులు కూడా పూర్తయ్యా యి. అమరావతి కనెక్టివిటీలో సీడ్ యాక్సిస్ రోడ్డు అత్యంత కీలకం. పాత, కొత్త(వెస్ట్ బైపాస్) 16వ నెంబరు జాతీయ రహదా రులను కలుపుతూ దొండపాడు వరకూ సాగే ఈ రహదారి పొడవు 21.78 కి.మీ. రాజధానిలో ఉత్తర దక్షిణాలుగా నిర్మించే 17 ఎన్ సిరీస్ రోడ్లను అనుసంధానం చేసుకుంటూ సాగే అతి పొడవైన రహదారి కావడంతో దీనిని సీడ్ యాక్సిస్ రోడ్డుగా పిలుస్తున్నారు. ఒకసారి ఈ రోడ్డులో ప్రవేశిస్తే రాజధానిలోని ఏ ప్రాంతానికైనా వెళ్లే అవకాశం ఉంటుంది. ఫేజ్-1 దొండపాడు నుంచి వెంకటపాలెంలోని మంతెన ఆశ్రమం వరకూ 14.35 కి.మీ 2019 నాటికే అందుబాటులోకి వచ్చింది. ఫేజ్-2లో పెనుమాక, ఉండవల్లి గుండా మరో 3.92 కి.మీ రోడ్డు నిర్మిం చాలి. భూసమీకరణ సమస్య ఇటీవలే పరిష్కారమైంది. అయితే మంతెన ఆశ్రమం సమీపంలో అర ఎకరం భూమి ఇంకా సేకరిం చలేదు. దీనిపై హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసిన నేపథ్యంలో అక్కడ పనులు ఆగాయి. ఈ రోడ్డు వేస్తే విజయవాడ ప్రకాశం బ్యారేజీ మీద నుంచి వచ్చే వారు ఉండవల్లి మీదుగా కరకట్టతో పనిలేకుం డా నేరుగా రాజధాని అమరావతి చేరుకోవచ్చు. ఇక రాజధానిని పాత ఎన్‌హెచ్ 16 రోడ్డుతో అనుసంధానించే భాగాన్ని ఫేజ్-3 కింద నిర్మిస్తున్నారు. అందులో తొలి భాగమైన స్టీల్ బ్రిడ్జిని పూర్తి చేస్తున్నారు.

## పాముకాటు విద్యార్థికి మంత్రి స్వామి పరామర్శ

### మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం



కొండపి(చైతన్యరథం): పాము కాటుకు గురై కొండపి ప్రభుత్వ ఆస్పత్రి లో చికిత్స పొందుతున్న అంబేద్కర్ గురుకులం విద్యార్థిని సాంఘికసంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ఆదివారం పరామర్శించారు. కొండ అంబేద్కర్ గురుకుల తొమ్మిదో తరగతి విద్యార్థి మోక్షిత ఆదివారం పాఠశాలలో పాము కాటుకు గురైంది. వెంటనే పాఠశాల సిబ్బంది విద్యార్థిని కొండపి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మంత్రి హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి విద్యార్థిని పరామర్శించారు. డాక్టర్లను అడిగి ఆరోగ్య పరిస్థితి తెలుసు కున్నారు. విద్యార్థిని ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని, ఎలాంటి ప్రమాదం లేదని డాక్టర్లు తెలిపారు. విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు.

## ఈ ఏడాది 4 వేల ఎకరాల్లో పునరుద్ధరణ

### ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎంవో పోస్ట్

అమరావతి(చైతన్యరథం): మానవాళికి మడ అడవులు మొదటి రక్షణ కవచమని డిప్యూటీ సీఎంవో స్పష్టం చేసింది. మడ అడవుల పర్యావరణ వ్యవస్థ పరిరక్షణ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా వాటి ప్రాధాన్యం, ఆవశ్యకతపై ఎక్స్ వేదికగా ఏపీ డిప్యూ టీ సీఎంవో కార్యాలయం పోస్టు పెట్టింది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 7,000 ఎకరాల మడ అడవులను పునరుద్ధ రించి అభివృద్ధి చేసినట్లు వెల్లడించింది. మానవాళికి ప్రకృతి ప్రసాదించిన గొప్ప వరాలలో మడ అడవులు ఒకటి. అవి ఆంధ్రప్రదేశ్ సముద్ర తీరానికి సంరక్షకు లు. రాష్ట్రంలో 1,053 కిలోమీటర్ల మేర సముద్ర తీర ప్రాంతం వెంబడి అసాధారణ పర్యావరణ పరిస్థితుల నుంచి రక్షిస్తున్నాయి. మడ అడవులను రక్షించడమంటే కేవలం అడవులను సంరక్షించడం మాత్రమే కాదు.. అది ప్రాణాలను కాపాడటం, పర్యావరణ భద్రతను బలోపేతం చేయడం, జీవనాధా రాలను సురక్షితం చేయడం. ఆంధ్రప్రదేశ్ మహా హరిత గోడ ద్వారా మడ అడవుల సంరక్షణపై మా నిబద్ధత ఆచరణలో ప్రతి ఫలిస్తోంది. గత రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 7,000 ఎకరాల మడ అడవులను పునరుద్ధరించి, అభివృద్ధి చేశాం. వాతావరణ మార్పుల నుంచి ఏపీకి సహజ రక్షణ కవచాన్ని బలోపేతం చేయడానికి, మన తీరప్రాంత సమాజాలను కాపాడ టానికి మా సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తాం. 2026-27 సంవత్సరంలో మరో 4,000 ఎకరాలను పునరుద్ధరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మనల్ని రక్షించే అడవులను మనం కాపాడుకుందామని ఎక్స్‌లో డిప్యూటీ సీఎంవో పోస్ట్ చేసింది.



# తెలుగు వైభవం చాటేలా

# ప్రతి ఏటా 'తెలుగు మహోత్సవం'

- రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో నిర్వహణకు చర్యలు
- మాతృ భాష..మృత భాష కాకుండా చూడాలి
- ప్రాచీన భాషా పరిణామక్రమంపై డాక్యుమెంట్
- త్వరలోనే నంది నాటకోత్సవాలు నిర్వహిస్తాం
- ముగింపు వేడుకల్లో మంత్రి కందుల దుర్గేష్




అమరావతి(చైతన్యరథం): తెలుగు భాషా, సాంస్కృతిక వైభవాలు నలుదిశలా వెలుగొందేలా ఇకపై ప్రతి ఏటా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో 'తెలుగు మహోత్సవం' వేడుకలను నిర్వహించాలని నిర్ణయించినట్లు పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. రాష్ట్ర సాంస్కృతిక, సృజనాత్మక సమితి ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా ఉండవల్లి గుహల ప్రాంగ ణంలో రెండురోజుల పాటు అత్యంత వైభవంగా జరిగిన "తెలుగు మహోత్సవం" ముగింపు వేడుకలకు ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జానపద కళారూపాలు, మంగళ వాయి ద్యాలతో నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమం అనంతరం తెలుగు భాష వ్యాప్తి కోసం కృషి చేసిన పలువురు కవులను, డిజిటల్ మాధ్యమంలో తెలుగు ఉనికి కోసం పోరాడు తున్న సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లను మంత్రి సన్మానించారు.

తెలుగు భాషపై ఉన్న ప్రత్యేక అభిరుచితో తనకు ఎంతో ఇష్టమైన 'విశ్వక్సేనుడు' అనే పదాన్ని మంత్రి దుర్గేష్ స్వయంగా తన దస్తూ రితో రాసి భాషాభిమానాన్ని చాటుకున్నారు. మట్టి వాసనలు పరి మళించేలా కుండల తయారీని పరిశీలించారు. కాలిగ్రఫీ ద్వారా తన సంతకాన్ని తెలుగులో రాయడాన్ని ఆసక్తిగా గమనించారు. ప్రాచీన జానపద కళ రూపమైన తోలుబొమ్మలాటను స్వయంగా వీక్షించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మిషన్ స్కూల్లో రెండవ తరగతి చదువుతూనే అత్యంత స్పష్టతతో భగవద్గీత శ్లోకాలను పఠించిన ఒక చిన్నారిని ప్రత్యేకంగా అభినందించారు. భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు గీసిన ప్రత్యేక ఛాయాచిత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింహా ద్రి వాణి రచించిన కవితా కుసుమాలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా సామెతల చెట్టును ఆసక్తిగా తిలకించారు.

### తెలుగు భాషా పరిరక్షణ, సాంస్కృతిక వైభవమే లక్ష్యం

తెలుగు భాషను ప్రపంచ శిఖరాగ్రాన నిలబెట్టాలనే ఉన్నతమైన ఉద్దేశంతోనే చారిత్రక ప్రాధాన్యం ఉన్న ఉండవల్లి గుహల వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. తెలుగును విరివిగా ఉపయోగిస్తూ భావితరాలకు దీనిని అందించాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రాథమిక విద్యలో తెలుగు భాషను తప్పనిసరి చేసిందని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన నిర్లక్ష్యాన్ని అధిగమించేలా చర్యలు తీసు కుంటున్నామని పేర్కొన్నారు.

### ప్రాచీన భాషా పరిణామక్రమంపై డాక్యుమెంటేషన్

తమిళుల తరహాలో ప్రాచీన భాషగా గుర్తింపు పొందిన తెలుగు భాషా పరిణామక్రమాన్ని సమగ్రంగా వివరించేలా ఒక ప్రత్యేక డాక్యుమెంటేషన్‌ను రూపొందించాల్సిన అవసరం ఉందని వెల్లడిం చారు. తెలుగు సాహిత్యాన్ని గ్రంథస్థం చేస్తూ అక్షర రూపాన్ని పరిరక్షిస్తూ భావితరాలకు అందించేందుకు కూటమి ప్రభుత్వం నూరు శాతం ప్రోత్సాహాన్ని అందిస్తుందని హామీ ఇచ్చారు. మాతృ భాష ఏమాత్రం మృతభాషగా మారకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. మన రాష్ట్రానికి సొంతమైన పద్య నాటకంతో పాటు తోలుబొమ్మ లాట, హరికథ, బుర్రకథ వంటి ప్రాచీన జానపద కళారూపాలను, పౌరాణిక, సాంఘిక నాటకాలను, పద్య నాటకాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంద ని ఉద్ఘాటించారు.

### కళాకారులకు ప్రోత్సాహం

ఇప్పటికే కవులు, కళాకారులు, సాంస్కృతిక రంగానికి పెద్దపీట వేస్తూ ఉగాది కళారత్న పురస్కారాలు, కందుకూరి పురస్కారాలు, తెలుగు భాషా పురస్కారాలు, గుర్రం జాషువా, బోయి భీమన్న పురస్కారాలు అందించామని తెలిపారు. నాటక రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు త్వరలోనే నంది నాటకోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రపంచ తెలుగు మహాసభల ద్వారా తెలుగు ఉన్నతికి కృషి చేసిన మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలను ఆగస్టు 4న విజయవాడలో నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని ఆగస్టు 29న ఘనంగా తెలుగు భాషా దినోత్సవాన్ని, తెలుగు పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఏపీ సృజనాత్మక, సాంస్కృతిక సమితి చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి, మండలి వెంకటకృష్ణారావు అధికార భాషా సంఘం చైర్మన్ త్రివిక్రమరావు, రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జున రావు పాల్గొన్నారు. అనంతరం ప్రముఖ గాయని శోభరాజ్ తెలు గు భాషా తియ్యదనాన్ని, దాని విశిష్టతను వివరిస్తూ అన్నమయ్య గేయాలు ఆలపించారు.

---

# ప్రకాశం జిల్లాలో 12.71 లక్షల ఓట్ల డిజిటలైజేషన్

- 31న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ
- ఓటు లేకపోతే దరఖాస్తుకు అవకాశం
- వివరాలు ఇవ్వని వారికి త్వరలో నోటీసులు

ఒంగోలు(చైతన్యరథం): జిల్లాలో జరిగిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)లో 12,71,979 మంది ఓటర్లు డిజిటలైజేషన్ చేయించుకున్నారు. మొత్తం 13,99,006 మంది ఓటర్లు ఉండగా 1,27,027 మంది అన్‌కలెక్టబుల్‌లో చేరారు. ఈఓట్లన్నీ తొలగింపు జాబితాలో చేరాయి. ఈనెల 31న ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటించనున్నారు. ఆ తర్వాత అన్‌కలెక్టబుల్ జాబితాలో చేరిన ఓటర్లకు నోటీసులు జారీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అప్పటికీకూడా వారు ఇక్కడ ఉన్నట్లు నిరూపించు కోకపోతే ఆ ఓట్లను తొలగించనున్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించిన తర్వాత ఆగస్టు 30వతేదీ వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరిస్తారు. జూలై 31 నుంచి సెప్టెంబరు 28వరకునోటీసులు, అభ్యంతరాలను స్వీకరించి అక్టోబరు 3న తుది జాబితాను ప్రకటిస్తారు.

### అత్యధికంగా అద్దంకి నియోజకవర్గంలో డెత్‌లు

జిల్లాలో ఓటర్లకు సంబంధించి అత్యధికంగా అద్దంకి నియోజకవర్గంలో 10,413 డెత్‌లు ఉన్నాయి. కొండపి 7,062, దర్శి 6,490, కందుకూరు 6,057, ఎస్ఎన్‌పాడు 5,870, ఒంగోలు 5,566 డెత్‌లు ఉన్నాయి. పర్మినెంట్‌గా షిఫ్ట్ అయిన ఓట్లు అద్దంకి నియోజక వర్గంలో 5,370, ఒంగోలు 4,694, ఎస్ఎన్‌పాడు 4,345, కొండపి 4,420, కందుకూరు 2,614, దర్శిలో 2,319 ఉన్నాయి. మరోచోట డిజిటలైజేషన్ చేసుకున్నఓటర్లు అద్దంకినియోజకవర్గంలో 3,028మంది,కొండపి 2,781, ఒంగోలు 2,477, ఎస్ఎన్‌పాడు 2,347, దర్శి 2,514 మంది, కందుకూరు 1,868 మంది ఉన్నారు. వివరాలు ఇవ్వని (అబ్ సెంట్) వారు ఒంగోలు నియోజకవర్గంలో 8,924 మంది, దర్శి 8,254 మంది, కందుకూరు 7,858మంది, ఎస్ఎన్‌పాడు 7,551, అద్దంకి 7,458 మంది ఉన్నారు. ఇతరులు 315 మంది కలిపి అన్‌కలెక్టబుల్ కింద జిల్లాలో 1,27,027 మంది ఉన్నారు.



# విశాఖ జిల్లాలో 17.82 లక్షల ఓటర్లు

- 2,40,209 మంది పేర్లు తొలగింపు
- 31వ తేదీన ముసాయిదా జాబితా విడుదల
- అక్టోబరు 3న తుది జాబితా విడుదల



విశాఖపట్నం(చైతన్యరథం): ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)తో జిల్లాలో ఓటర్ల సంఖ్య భారీగా తగ్గనున్నది. ప్రాథమిక అంచనా ప్రకారంగతంలో 20,23,009 మంది ఓటర్లు ఉండగా, 2,40,209 మంది పేర్లు తొలగించనున్నారు. దీంతో జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో మొత్తం 17,82,800 మంది ఓటర్లు ఉండనున్నారు. దీనికి సంబంధించి ఈనెల 31వ తేదీన ముసాయిదా జాబితా విడుదల చేయనున్నారు. గాజువాక అసెంబ్లీ నియోజకవర్గంలో 56,468 ఓట్లు తొలగించనున్నారు. అలాగే ఉత్తర నియోజకవర్గంలో 38,473, తూర్పులో 34,257, భీమిలిలో 31,536, పశ్చిమలో 30,556, పెందుర్తిలో 26,008, 'సౌత్'లో 22,911 ఓట్లు తొలగించనున్నారు. గత నెల 15వ తేదీన ప్రారంభమైన సర్ ప్రక్రియ శు క్రవారం (24వ తేదీ) రాత్రి 12 గంటలతో ముగిసింది. ఈ నేపథ్యంలో అధికా రికంగా ప్రకటన విడుదల అయింది. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో గత నెల ఒకటో తేదీ నాటికి 20,23,009 మంది ఓటర్లు ఉన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ద్వారా ప్రతి ఓటరు నుంచి వివరాలు సేకరించేందుకు అధికారులు యత్నించారు. మొత్తం 20,23,009 మందిలో 4,99,404 (24.69 శాతం) మంది 2002లో ఓటు ఉన్న విషయాన్ని ప్రస్తావించారు. మరో 12,55,828 మంది (62.08 శాతం) తమకు 2002లో ఓటు లేకపోయినా కుటుంబంలో తండ్రి/తల్లి, తాత, ఇతర బంధువుల వివరాలు నమోదుచేసి ఫారాలు అందజేశారు. 27,558 (1.36 శాతం) మంది ఎన్యుమరేషన్ ఫారాల్లో 2002లో ఓటు వివరాలను నమోదు చేయలేదు. అన్ కలెక్టబుల్ ఫారాలు (చనిపోయినవారు, డూప్లికేట్లు, ఆచూకీ లేనివారు, వలసవెళ్లిన ఓటర్లు) 2,40,209 ఉన్నాయి. దీంతో ఎన్యుమరేషన్ ఫారాలు ఇవ్వని 2,40,209 మంది పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో భీమిలిలో మాత్రమే మూడు లక్షలు దాటి ఓటర్లు ఉంటారు. గాజువాక, పెందుర్తి నియోజకవర్గాల్లో ఓటర్లు మూడు లక్షలలోపు ఉండనున్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా చూసిన ఎవరైనా వచ్చి అభ్యంతరం వ్యక్తం చేస్తే తిరిగి చేర్చుకునేందుకు ఫారం-6 సమర్పించే అవ కాశం ఉంది. కాగా ఈనెల 31వ విడుదల చేయనున్న ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను ఆగస్టు 30వ తేదీలోగా సమర్పించవచ్చు. దీని ప్రకారం ఈనెల 31వ తేదీ నుంచి సెప్టెంబరు 28వ తేదీ వరకు ఆయా ఓటర్లకు నోటీసులు జారీచేస్తారు. తుది ఓటర్ల జాబితా అక్టోబరు మూడో తేదీన ప్రచురించనున్నారు.

# చిత్తడి నేలల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు

- ప్రజా ప్రయోజనాలు దెబ్బ తినకుండా చూడాలి
- సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పకుండా పాటించాలి
- 'పరిరక్షణ నిల్వ' ప్రాంతంగా కొండకర్ల ఆవ
- ఎకో టూరిజం అభివృద్ధి అవకాశాలు పరిశీలించాలి
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశం





అమరావతి(చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా చిత్తడి నేలల గుర్తిం పు, పరిరక్షణ చర్యలను వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశించారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగు ణంగా చిత్తడి నేలల సంరక్షణను బాధ్యతగా స్వీకరించి వాటి పరిరక్షణకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. అనకాపల్లి జిల్లాలోని కొండకర్ల ఆవను 'పరిరక్షణ నిల్వ' (కన్జర్వేషన్ రిజర్వ్) ప్రాంతంగా గుర్తించే ప్రక్రియలో ముందడుగు వేసినట్టు పేర్కొన్నారు. జీవ వైవిధ్యానికి నిలయమైన కొండకర్ల ఆవను సమగ్రంగా సర్వేచేసి అక్కడ ఎకో-టూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972 ప్రకారం కొండకర్ల ఆవ చిత్తడి నేలను కన్జర్వేషన్ రిజర్వ్‌గా ప్రకటించేందుకు అవసరమైన నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ జారీ చేసేందుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. అటవీశాఖ ప్రతిపాదనలకు జల వనరుల శాఖ కూడా ఆమోదం తెలిపింది. సాగునీరు, జలాశయ నిర్వహణ, హైడ్రాలిక్ వ్యవస్థలు మరియు ఇతర ప్రజాప్రయోజన కార్యక్రమాలకు ఎటు వంటి భంగం కలగకుండా తగిన రక్షణ చర్యలతో ఈ అనుమతి మంజూరైంది. ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ "శాస్త్రీయ అధ్యయనాలు, క్షేత్రస్థాయి పరిశీలనల ఆధారంగా రాష్ట్రంలో 950 చిత్తడి నేలలను గుర్తించాం. వాటిని నోటిపై చేయాల్సిన అవసరం ఉంది. తొలి దశలో 16 చిత్తడి నేలల నోటిఫికేషన్ అను మతుల ప్రక్రియ తుది దశలో ఉంది. చిత్తడి నేలలు అద్భుతమైన జీవ వైవిధ్యానికి నిలయాలని, వాటి పరిరక్షణ ద్వారా భూగర్భ జలాల పునరుద్ధరణ, వరదల నియంత్రణ, జల భద్రత, వాతా వరణ మార్పుల ప్రభావాల తగ్గింపు సాధ్యమవుతుంది. అలాగే స్థానిక ప్రజల జీవనోపాధుల మెరుగుదలకు కూడా ఇవి దోహద పడతాయి. అందువల్ల చిత్తడి నేలల పరిరక్షణను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణిస్తోంది. అర్హత కలిగిన అన్ని చిత్తడి నేలలను నోటిఫై చేసే ప్రక్రియను సంబంధిత శాఖల సమన్వయంతో వేగవంతం చేయాలి. సంయుక్త సర్వేలు పూర్తి చేసి, చట్టపరమైన అనుమతులను నిర్దిష్ట కాలవ్యవధిలో పొందాలి. అదే సమయంలో ప్రజా ప్రయోజన కార్యకలాపాలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చిత్తడి నేలలపై జరుగుతున్న ఆక్రమణలు, విధ్వంసక చర్యల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. కొండకర్ల ఆవ అనేక రకాల వలస, స్థానిక పక్షులకు ఆవాసంగా నిలుస్తోంది. జలవనరుల శాఖ సమన్వయంతో ఎకో-టూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలను అధ్యయనం చేసి స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని దిశానిర్దేశం చేశారు.





## ఫిర్యాదులను హైకోర్టు కొట్టి వేసినా

# మెగా డీఎస్సీపై జగరెడ్డి అసత్య ప్రచారమా?

- న్యాయస్థానం తీర్పులపై గౌరవం లేని గొడ్డలిపార్టీ
- ప్రభుత్వంపై బురదజల్లే దుష్ట ప్రయత్నాలు సిగ్గుచేటు
- ఐదేళ్ల పాలనలో ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా మోసం
- నేడు 3.5 లక్షల అభ్యర్థుల జీవితాలతో చెలగాటం
- ఏపీ బయోడైవర్శిటీ బోర్డు చైర్మన్ ఎన్.విజయ్‌కుమార్

అమరావతి(చైతన్యరథం): తన ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించని, ఒక్క టీచర్ ఉద్యోగం భర్తీ చేయని జగన్‌రెడ్డి మెగా డీఎస్సీ భర్తీ ప్రక్రియపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, ఏపీ బయోడైవర్శిటీ బోర్డు చైర్మన్ ఎన్.విజయ్‌కుమార్ తీవ్రంగా ఖండించారు. ఎక్కడో ఏదో జరిగితే దాన్ని రాష్ట్రానికి ముడిపెట్టి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీ నామా చేయాలని వైసీపీ కోరడం కేవలం ఒక రాజకీయ నాటకం. జగన్‌రెడ్డి చేసిన ట్వీట్లు డిల్లీ సంఘటనలను ఇక్కడ డీఎస్సీకి ఆపాదించి రాజకీయ మైలేజ్ తీసుకొనే దుష్ట ప్రయత్నం మాత్రమే. రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా జరిగిన ఉపాధ్యాయ నియామక ప్రక్రియను నీట్, ఇతర అంశాలతో పోల్చడం తప్పు దోవ పట్టించడమే. కేంద్ర పరీక్షల అంశాలను ఇక్కడి డీఎస్సీకి ముడిపెట్టడం పూర్తిగా అర్ధరహితం. ఆంధ్రప్రదేశ్‌లో 3.5 లక్షల మంది అభ్యర్థుల కోసం నిర్వహించిన మెగా డీఎస్సీ పరీక్షల్లో ఎలాంటి పేపర్ లీకేజీలు జరగలేదు. అత్యంత కఠినమైన భద్రతా ప్రమాణాలు, నిబంధనలు పాటిస్తూ సంపూర్ణ పారదర్శకతతో ఈ పరీక్షలను నిర్వహించడం జరిగింది. లేని అక్రమాలను ఉన్నట్లు సృష్టించడం వైసీపీ నైజమని మండిపడ్డారు.

### న్యాయస్థానాల పరిశీలనలో నిలిచిన డీఎస్సీ

వైసీపీ ప్రోద్బలంతో కొందరు పరీక్షలకు ముందు, ఆ తర్వాత కూడా కోర్టులలో పలు పిటిషన్లు దాఖలు చేశారు. ప్రభుత్వం సమర్పించిన వాస్తవాలు, నిబంధనలు, ఆధారాలను పరిశీలించిన తర్వాత హైకోర్టు ఈ ఆరోపణలలో ఎలాంటి సహేతుకమైన ఆధా రాలు, అక్రమాలు లేవని తేల్చిచెప్పింది. ఆ పిటిషన్లను హైకోర్టు ఏకపక్షంగా కొట్టివేసి భర్తీ ప్రక్రియకు ఆమోదం తెలిపింది. ఉద్యోగాలు రాని అభ్యర్థుల ఫిర్యాదులను కోర్టు కొట్టేసింది. అత్యు న్నత న్యాయస్థానమే కొట్టివేసిన అంశాలపై ఇంకా



రాజీనామాలు కోరడం అంటే గొడ్డలిపార్టీకి న్యాయవ్యవస్థపై ఎలాంటి గౌరవం లేదనేందుకు నిదర్శనమని ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వంలో లాగా ఏదీ దాచలేదు. విద్యాశాఖ బాధ్యతలు చూసున్న ఐఏఎస్, ఐఎఫ్ఎస్ స్థాయి సీనియర్ అధికారులు నేరుగా మీడియా ముందు కు వచ్చి అనేక లైవ్ ప్రెస్‌మీట్లు నిర్వహించారు. ప్రాథమిక ఆన్సర్ కీ, తుది కీలు, అభ్యంతరాల గడువు, మూల్యాం కన విధానాలు ప్రతి ఒక్కటీ పబ్లిక్ డొమైన్‌లో ఉంచారు. అభ్యర్థుల ప్రతి అనుమా నానికి ఆధారాలతో సహా అధికారులు వివరణ ఇచ్చారు. అయినా ఇంకా వదిలి పెట్టకుండా బురద చల్లడం అంటే కేవలం రాజకీయ దిగజారుడు మాత్రమే.

### వైసీపీ బహిరంగ సవాల్

అక్రమాలు జరిగాయని చెప్పడానికి వైసీపీ వద్ద ఆధారాలు ఉంటే ధైర్యంగా న్యాయస్థానాలను ఆశ్రయించాలి. కోర్టులకు వెళ్లకుండా కేవలం సోషల్ మీడియాలో ట్వీట్లు చేయడం అంటే తమ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని ఒప్పుకోవడమే. తమ ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేకపోయిన వైసీపీ.. ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వం 3.5 లక్షల మంది అభ్యర్థులకు వేగంగా, పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తుంటే ఓర్వలేకపోతోంది. నిరుద్యోగ యువతకు మద్దతుగా నిలవాల్సింది పోయి వారిలో ఆందోళన, భయం రేకెత్తించేందుకు ప్రయత్నిస్తోంది. సక్రమ మార్గంలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థుల జీవితాలతో ఆటలాడుకోవడం ఒక రాజకీయ పార్టీగా వైసీపీ దిగజారుడుతనానికి పరాకాష్ట. రాజీనామా డిమాం డ్ అనేది కోర్టుల ఆదేశాలు లేదా ఆధారాలతో కూడిన తప్పు రుజువైతే ఉండాలి తప్ప సోషల్ మీడియాలో వైసీపీ తరపున చేసే కల్పిత ట్వీట్ల ఆధారంగా కాదు. ఇది కేవలం ఉద్యోగాలు రాని వారిని రెచ్చగొట్టే ఎమోషనల్ బ్లాక్ మెయిల్ మాత్రమేనని మండిపడ్డారు.

# ప్రభుత్వం చేసింది చెప్పుకోవడం అత్యంత ప్రధానం!

రాష్ట్రవ్యాప్తంగా 45 రోజుల పాటు ఇంటింటికి వెళ్లి రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో సాధించిన విజయాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగం సమాయత్తం కావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. అంతే కాదు గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం కంటే అదనంగా రెండింతలు సంక్షేమం అమలు చేస్తున్నామని, దీనిని సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, జగన్ ముఠా ప్రభుత్వం పై చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని పార్టీ యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను, అభివృద్ధిని వివరించాలన్నారు సీఎం చంద్రబాబు. రెండేళ్ల కూటమి పాలనలో సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో గత ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని ప్రజలకు స్పష్టంగా వివరించాలి. ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా గతం కన్నా ఘనంగా పథకాలు అమలు చేస్తూ కూడా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లకపోతే ప్రభుత్వం ఎంత చేసినా అడవికి కాసిన వెన్నెల అవుతుంది..అట్లాగే ప్రత్యర్థులు చేస్తున్న విమర్శలను, ఆరోపణలను బలంగా తిప్పి కొట్టకపోతే చేసింది అంతా బూడిదలో పోసిన పన్నీరు అవుతుంది. చేసింది బలంగా చెప్పుకోవడం, ఎంత అవసరమో, ప్రత్యర్థులు చేస్తున్న ఆరోపణలు, అబద్ధాలు తిప్పికొట్టం అంతే ప్రధానం. రెండేళ్లలో రాష్ట్రం ఏ దిశగా ప్రయాణించింది? సంక్షేమం ఎంతమందికి చేరింది? అభివృద్ధి ప్రాజెక్టులు ఎంతవరకు పట్టాలెక్కాయి. పెట్టుబడులు ఎన్ని వచ్చాయి? ఉద్యోగాల కల్పనకు ఎలాంటి బాటలు పడ్డాయి.. వంటి అంశాలపై ప్రజలకు వాస్తవాలు వివరించడం ప్రభుత్వ భాధ్యత. కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మొదటి రెండేళ్లు గత ప్రభుత్వం విధ్వంసం చేసిన వ్యవస్థలను గాడిలో పెట్టడం, నిలిచిపోయిన ప్రాజెక్టులను పట్టాలెక్కించడం, పెట్టుబడులకు అనువైన వాతావరణం కల్పించడం, సంక్షేమ పథకాలను అమలు చేయడం వంటి అంశాలకు సరిపోయింది. ఇప్పుడు మూడో సంవత్సరం నుంచి ఫలితాలు ప్రజలకు మరింత స్పష్టంగా వివరించాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి బాట పట్టించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నది. రెండేళ్ల పాలనలో ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలు, మరోవైపు రాజధాని అమరావతి, పోలవరం, భోగాపురం విమానాశ్రయం వంటి మౌలిక వసతుల ప్రాజెక్టులు, ఒకవైపు రైతు, మహిళ, విద్యార్థి సంక్షేమం, మరోవైపు పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాల కల్పన వంటి అంశాలకు సమాంతర ప్రాధాన్యం ఇస్తున్న విషయం ఇంటింటికి వివరించాలి. ప్రభుత్వం చేసిన పనిని ప్రజలకు వివరించడంలోనే అసలు విజయం ఉంది. ప్రభుత్వం ఎంత పని చేసినా ప్రజలకు తెలియకపోతే రాజకీయంగా దాని ప్రయోజనం దక్కదు. అదే సమయంలో ప్రతిపక్షం చేసే ఆరోపణలకు, గణాంకాలతో సమాధానం చెప్పాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. ప్రజల గుర్తింపు రావాలంటే చేసిన పనిని ప్రజలకు తెలియజేయాలి. అందుకే రెండేళ్ల పాలనలో ప్రభుత్వం సాధించిన ప్రగతిని ప్రతి కుటుంబానికి చేరేలా వివరించడం ఇప్పుడు అత్యంత ప్రధానం.

## పథకాలు తెస్తున్న సానుకూల మార్పులు అద్భుతం!

దేశంలోని ప్రతి రాష్ట్రం తమ ఆర్థిక, సామాజిక పరిస్థితులకు అనుగుణంగా వివిధ పథకాలను రూపొందిస్తుంటాయి. అయితే, ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో అమలు చేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తూ, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్న తీరు సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది. ఈ క్రమంలో రాష్ట్రంలో అమలువుతున్న కొన్ని ముఖ్యమైన పథకాలు ప్రజల జీవితాల్లో తెస్తున్న సానుకూల మార్పులు అద్భుతం అని చెప్పాలి. రాష్ట్ర భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో ఉంటుందనే ఉద్దేశంతో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారు, అందుకే రెండేళ్ల పాలనలో విద్యా రంగానికి ఇచ్చిన ప్రాధాన్యం కూడా ప్రభుత్వ పనితీరులో కీలకమైన కొలమానం. పాఠశాల మౌలిక వసతులు, డిజిటల్ విద్య, విద్యార్థుల అభ్యసన సామర్థ్యం, పాఠశాల నిర్వహణ, పాఠ్యాంశాల మార్పులు వంటి అంశాలతో పాటు ఉపాధ్యాయ నియామకాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింది. మెగా డీఎస్సీ-2025 ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసే ప్రక్రియ చేపట్టడం విద్యా రంగంలో మానవ వనరుల బలోపేతానికి ఒక ముఖ్యమైన చర్యగా నిలిచింది. తల్లికి వందనం, విద్యా కిట్లు, మధ్యాహ్న భోజనం, ఫౌండేషనల్ లెర్నింగ్ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం కొనసాగిస్తోంది. తల్లికి వందనం పథకం కింద రెండేళ్లలో రూ 22,000 వేల కోట్లు ఖర్చు చెయ్యడం గర్వకారణం. అట్లాగే సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర బలహీన వర్గాల వారికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పథకాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోంది. ఎన్నికల హామీ మేరకు పింఛను మొత్తాన్నిరూ 3000 నుంచి రూ 4000 గణనీయంగా పెంచడంతో, లబ్ధిదారుల ఇళ్లలో ఆర్థిక వెలుగులు నిండాయి. ప్రతినెలా ఒకటో తారీఖునే వృద్ధుల ఇంటి వద్దకే వెళ్లి పింఛను అందజేస్తున్న తీరుతో వారి కళ్లలో ఆనందం వెల్లివిరుస్తోంది. ఈ రెండేళ్లలో ఒక్క ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకానికే దాదాపు రూ 67 వేల కోట్ల రూపాయలు ఖర్చు చెయ్యడం సామాన్యమైన విషయం కాదు. పేదవాడి ఆకలి తీర్చడమే గొప్ప దైవసేవ అనే నినాదంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 'అన్న క్యాంటీన్ల'ను పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే రుచికరమైన, శుభ్రమైన పౌష్టికాహారాన్ని అందిస్తూ పట్టణ ప్రాంతాల్లోని పేదలు, దినసరి కూలీలు, నిరుద్యోగులు, ప్రయాణికులకు ఈ క్యాంటీన్లు గొప్ప భరోసానిస్తున్నాయి. అయిదు రూపాయల ఖర్చుతో కూడిన ఈ అల్పాహార, భోజన సదుపాయం సామాన్య ప్రజల బడ్జెట్‌పై భారాన్ని పూర్తిగా తగ్గిస్తోంది, పర్యావరణ హితమైన ఇంధనాన్ని అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 'దీపం-2' పథకానికి శ్రీకారం చుట్టింది. ప్రతి ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించే ఈ పథకం ద్వారా మహిళా కుటుంబాలకు భారీ ఆర్థిక ఊరట లభిస్తోంది. మహిళల ఆరోగ్యాన్ని, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడంలో ఈ నిర్ణయం చారిత్రాత్మకమైనదిగా నిలుస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లింది. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సంకల్ప బలం ఉంటే ఏ ప్రభుత్వమైనా సువర్ణాధ్యాయం సృష్టించవచ్చని ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం నిరూపిస్తోంది. రైతు సంక్షేమంలో అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ కీలకంగా నిలుస్తోంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ సమాచారం ప్రకారం అర్హులైన రైతు కుటుంబాలకు సంవత్సరానికి రూ.20,000 వరకు పెట్టుబడి పథకం అమలు చేస్తున్నారు.

## చేసింది స్పష్టంగా చెప్పగలిగితే అదే మంచి పాలనకు నిదర్శనం!

రెండేళ్ల పాలనలో అత్యంత కీలకమైన మార్పుల్లో అమరావతి పునర్నిర్మాణం ప్రధానమైనది. అయిదేళ్ల వైసీపీ పాలనలో నిలిచిపోయిన రాజధాని పనులను వేగవంతం చేశారు, రోడ్లు, డ్రైనేజీ, నీటి సరఫరా, విద్యుత్, ప్రభుత్వ భవనాలు, వరద నియంత్రణ మౌలిక వసతుల పనులు చేపట్టడం ద్వారా రాజధాని నిర్మాణం పరుగులు తీస్తోంది. అమరావతి రాజధానికి పార్లమెంట్ లో చట్టబద్ధత కల్పించడం అత్యంత ప్రధానమైనది. ఇది కేవలం ఒక నగర నిర్మాణం కాదు. అమరావతి ద్వారా రాష్ట్రానికి ఒక పరిపాలనా, ఆర్థిక కేంద్రాన్ని నిర్మించాలన్న ప్రభుత్వ దృక్పథానికి ఇది ప్రతిబింబం. పోలవరం రాష్ట్ర భవిష్యత్తుకు జీవనాడి. సాగునీరు, తాగునీరు, విద్యుత్, వ్యవసాయ అభివృద్ధి పరంగా పోలవరం అత్యంత కీలకమైన ప్రాజెక్టు. అందుకే పోలవరం పనులను వేగంగా కొనసాగించడం రెండేళ్ల పాలనలో ప్రధాన అభివృద్ధి అంశంగా చెప్పుకోవచ్చు. పోలవరం పూర్తయితే గోదావరి జలాల వినియోగ సామర్థ్యం పెరుగుతుంది. కొత్త ఆయకట్టుకు సాగునీటి విస్తరణతో పాటు తాగునీటి అవసరాలు, పారిశ్రామిక అవసరాలు కూడా తీరే అవకాశం ఉంది. పోలవరాన్ని కేవలం ఒక సాగునీటి ప్రాజెక్టుగా కాకుండా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మార్చగల మౌలిక వసతిగా చెప్పాలి. భోగాపురంతో ఉత్తరాంధ్ర ఉత్తమ ఆంధ్రా కానున్నది. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం కూడా రాష్ట్ర మౌలిక వసతుల భవిష్యత్తును మార్చగల ప్రాజెక్టు. విమానాశ్రయం చుట్టూ పరిశ్రమలు, లాజిస్టిక్స్, పర్యాటకం, హోటళ్లు, సేవా రంగాలు విస్తరించే అవకాశం ఉంది. విమానాశ్రయం ఒక్కటే అభివృద్ధి కాదు. దానిని అనుసంధానించే రహదారులు, పరిశ్రమలు, పట్టణ మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు కలిసినప్పుడే ఉత్తరాంధ్రకు దాని పూర్తి ప్రయోజనం లభిస్తుంది. రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తుకు పెట్టుబడులు అత్యంత అవసరం. ప్రభుత్వం దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆకర్షించడానికి పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నది. పెట్టుబడుల ప్రతిపాదనలు, పరిశ్రమల స్థాపన, పారిశ్రామిక కారిడార్లు, పోర్టులు, లాజిస్టిక్స్, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఇంధనం, తయారీ రంగాలను ప్రోత్సహించడం ద్వారా ఉద్యోగాల కల్పనకు బాటలు వేయాలన్న లక్ష్యంగా సాగుతున్నది ప్రభుత్వం. రాష్ట్ర అభివృద్ధి కోసం పెట్టుబడి వ్యయాన్ని పెంచడం జరిగింది. ప్రభుత్వ బడ్జెట్ పత్రాల్లో మూలధన వ్యయం గత సంవత్సరాలతో పోలిస్తే పెరిగింది. మౌలిక వసతులు, రోడ్లు, నీటి ప్రాజెక్టులు, పట్టణాభివృద్ధి, పరిశ్రమలకు అవసరమైన సదుపాయాలపై పెట్టుబడి పెట్టడం ద్వారా భవిష్యత్ ఆదాయాన్ని పెంచుకోవాలన్న ఆలోచన ఆర్థిక విధానంలో కనిపిస్తుంది. కావున ప్రభుత్వం చేసిన పనిని చెప్పుకోవడం ప్రచారం కాదు. ప్రజలకు చేసింది స్పష్టంగా చెప్పగలిగితే అదే మంచి పాలనకు నిదర్శనం. ప్రభుత్వం చేసిన పనికి ప్రజల గుర్తింపు ముఖ్యం. ప్రజల గుర్తింపు రావాలంటే చేసిన పనిని ప్రజలకు తెలియజేయాలి. అందుకే రెండేళ్ల పాలనలో ప్రభుత్వం సాధించిన ప్రగతిని ప్రతి కుటుంబానికి చేరేలా వివరించడం ఇప్పుడు అత్యంత ప్రధానం.

**- నీరుకొండ ప్రసాద్**

# ఇంజనీరింగ్ కనీస ఫీజు రూ.47 వేలు

## ఫీజుల కమిటీ నిర్ణయం తర్వాత మార్పు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ఇంజనీరింగ్ కోర్సుల కనీస ఫీజు రూ.47 వేలుగా ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఫీజుల విధానంపై శనివారం ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకూ రూ.40 వేలు కనీస ఫీజు కాగా దానిని రూ.47 వేలకు పెంచింది. అంతకంటే ఎక్కువ ఫీజులున్న కాలేజీల ఫీజులను తాత్కాలిక ఫీజులుగా గుర్తిస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుతం కౌన్సెలింగ్‌లో చూపించే ఫీజులన్నీ తాత్కాలికమేనని స్పష్టంచేసింది. ఆ మేరకు కాలేజీలు ఫీజులు వసూలు చేసుకోవ చ్చని సూచించింది. అయితే తాత్కాలిక ఫీజులకు మించి విద్యా ర్థుల నుంచి అదనంగా ఎలాంటి ఫీజులూ వసూలు చేయకూడ దు. ఇవి ఈ విద్యా సంవత్సరానికి మాత్రమే వర్తిస్తాయి. అనంత రం ఉన్నత విద్య ఫీజుల కమిటీ తుది ఫీజులు ఖరారు చేస్తుంది. ప్రస్తుతం కంటే ఫీజు పెరిగితే విద్యార్థుల నుంచి కాలేజీలు వసూలు చేయొచ్చు. తగ్గితే దానిని విద్యార్థులకు తిరిగి చెల్లించాలి. లేదంటే తర్వాత కట్టే ఫీజులో సర్దుబాటు చేయాలి. తుది ఫీజుల ఖరారుకు అనుగుణంగా సర్దుబాటు చేస్తామని విద్యార్థులకు లిఖిత పూర్వకంగా హామీ ఇవ్వాలి.

అలాగే ఉన్నత విద్య కమిటీ తుది ఫీజులకు అనుగుణంగానే ఫీజులు వసూలు చేస్తామని అఫిలియేష న్ ఇచ్చే యూనివర్సిటీకి అండర్‌టేకింగ్ ఇవ్వాలి. ఈ షరతుతో ప్రస్తుతం ఉన్నత విద్యాశాఖ కౌన్సెలింగ్ చేపడుతోంది. శనివారం రాత్రి నుంచి ఆప్షన్ల ఎంపిక ప్రక్రియ ప్రారంభమైంది.





# ప్రధాని భోగాపురం పర్యటన విజయవంతం కావాలి

## భీమిలీ సమన్వయ కమిటీ సమావేశంలో నేతల పిలుపు



భీమిలీ (చైతన్యరథం): భోగాపురం విమానాశ్రయం ప్రారంభం సందర్భ ంగా జరుగుతన్న ఏర్పాట్లకు సంబంధించి భీమిలి నియోజకవర్గంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చంద్రగిరి శాసన సభ్యులు పులపర్తి నాని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్, భీమిలి నియోజకవర్గం పరిశీలకులు మళ్ల సురేంద్ర పాల్గొన్నారు. వచ్చే నెల ఒకటో తేదీన భోగాపురం విమానాశ్రయం ప్రారంభం సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొనే బహిరంగ సభ విజయవంతం చేసి దిశగా తీసుకునే చర్యలపై చర్చించారు. భీమిలీ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం కూటమి పార్టీ నాయకులతో జరిగిన కో ఆర్డినేషన్ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. పరస్పరం బాధ్యతలు అప్పగించుకున్నారు.



# ప్రధాని పర్యటనకు భారీగా తరలి రావాలి

## అభిమానులు, కార్యకర్తలకు టీడీపీ ప్రజాప్రతినిధుల పిలుపు

ఎస్ కోట (చైతన్యరథం): శృంగవరపుకోట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యురాలు కోళ్ళ లలిత కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తల సమావేశంలో కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యుడు ముప్పిడి వెంకటేశ్వరరావు, ఏఎమ్సీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆగస్టు 1న భోగాపురంలో జరగనున్న అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విచ్చేయనున్న నేపథ్యంలో, ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రజాభిమానం సాధించాలి

## శ్రేణులకు ఎంపీ భరత్ పిలుపు



విశాఖపట్టణం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన సంక్షేమ, అభివృద్ధి విజయాలను ప్రజలకు వివరించి వారి ఆదరాభిమానాలని పొందాలని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. విశాఖలోని లాసెన్స్ బే కాలనీలోని తన కార్యాలయంలో కూటమి ప్రభుత్వ సంక్షేమ విజయాలు పేరిట ముద్రించిన కరపత్రాన్ని విడుదల చేసి ఉత్తర నియోజకవర్గం టిడిపి శ్రేణులకు అందజేశారు..నేటి నుంచి(27 తేదీ) 45 రోజులు పాటు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి పార్టీ అధిష్టానం పిలుపునివ్వడంతో అందుకు కేడర్ ను సమయత్త పరిచారు... ఈ సందర్భంగా విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ప్రజలకు సంతృప్తికరమైన సేవలను అందించడంలో పార్టీ శ్రేణులు వారిదిగా పనిచేయాలన్నారు...కూటమి ప్రభుత్వంలో ప్రజలు పొందుతోన్న అనుభూతిని ఒక ఫీడ్ బ్యాక్ గా తీసుకోవాలన్నారు.. మెరుగైన సేవలు అందజేసేందుకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిశీలకులు కిమిడి రామ్ మల్లిక్ నాయుడు...పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవ సమన్వయ కమిటీలో ఉత్తర నియోజకవర్గ పరిశీలకులు ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ ,విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ, విశాఖ ఉత్తర నియోజకవర్గం లోని 17 వార్డుల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి 12 క్లస్టర్ల ఇంచార్జీలు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో "లక్ష్మీ నరసింహమార్గం" ప్రారంభం

## గిరి ప్రదక్షిణకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఉపయోగపడే దారి ఎంపీ శ్రీభరత్



విశాఖపట్నం (చైతన్యరథం): సింహాచలం గిరి ప్రదక్షిణకు ముందు విశాఖపట్నం నగరంలో మరో కీలక మౌలిక సదుపాయం ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. లక్ష్మీనగర్ నుంచి ఇందిరానగర్ మీదుగా నరసింహానగర్ వరకు రూ. 721.41 లక్షల వ్యయంతో విస్తరించి అభివృద్ధి చేసిన లి"లక్ష్మీ నరసింహ మార్గం"లిలో తారు రహదారిని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ మతుకుమిల్లి శ్రీభరత్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని పండుగ వాతావరణంలో ప్రజాప్రతినిధులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో విశాఖపట్నం ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కేవలం ఎనిమిది నెలల్లోనే కంకణం కట్టుకుని ఈ రహదారి పనులను పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు. రోడ్డు విస్తరణ కోసం సహకరించిన స్థానిక ప్రజలు, భూయజమానులు, అధికారులు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సింహాచలం గిరి ప్రదక్షిణకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఈ రహదారి అందుబాటులోకి రావడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్న ఆయన, గిరి ప్రదక్షిణకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఇది అత్యంత సౌకర్యవంతమైన మార్గంగా ఉపయోగపడుతుందని అన్నారు. కనెక్టివిటీ మెరుగుపడితే ప్రయాణ సమయం గణనీయంగా ఆదా కావడంతో పాటు నగర ట్రాఫిక్ కూడా తగ్గుతుందని చెప్పారు. గోపాలపట్నం నుంచి సింహాచలం వెళ్లే రహదారి పనులను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని ఎంపీ శ్రీభరత్ వెల్లడించారు. విశాఖపట్నం నగర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని, వచ్చే నెల ఆగస్టు 1న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ విచ్చేయనున్నారని తెలిపారు. నగర అభివృద్ధి కార్యక్రమాలపై మీడియా ప్రతినిధులు ఎప్పటికప్పుడు నిర్మాణాత్మక సూచనలు, ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని కోరిన ఎంపీ, ప్రజల ప్రయోజనాల కోసం చేపడుతున్న అభివృద్ధి పనులను కొందరు దొంగచాటుగా కోర్టు కేసులతో అడ్డుకునే ప్రయత్నం చేయడం బాధాకరమన్నారు. అభివృద్ధి పనుల్లో "షాడో బాక్సింగ్" చేయడం కంటే ప్రజలకు ఉపయోగపడే విధంగా సహకరించడం అవసరమని సూచించారు. పనులు పూర్తయిన తర్వాత తామే చేశామని చెప్పుకోవడం ప్రజలకు అన్నీ తెలుసునని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ, ఈ రహదారి నిర్మాణం అనేక సవాళ్ల మధ్య పూర్తయిందన్నారు. ముఖ్యంగా డిఫెన్స్ భూముల సమీకరణ క్లిష్టమైన ప్రక్రియగా మారిందని, ఎన్ఎస్‌టీఎల్ (బీూూ) స్థలానికి ప్రత్యామ్నాయంగా దేవస్థానం భూమిని కేటాయించడం, దేవస్థానానికి జీవీఎంసీ భూమిని ఇవ్వడం ద్వారా సమస్యను పరిష్కరించి రహదారి నిర్మాణానికి మార్గం సుగమం చేశామని వివరించారు. ఇందిరానగర్ వరకు కేవలం ఎనిమిది అడుగుల వెడల్పు మాత్రమే ఉన్న రహదారిని విస్తరించే ప్రక్రియను చేపట్టామని, ఈ ప్రతిపాదనలు 2018 నుంచే ఉన్నప్పటికీ అనేక అడ్డంకులు, కోర్టు స్టేలను అధిగమించి పనులను వేగవంతం చేశామని తెలిపారు. సుమారు రూ. 7.20 కోట్ల వ్యయంతో ఐదు రీచ్‌లలో రహదారి అభివృద్ధి పనులు చేపట్టామని, రోడ్డు విస్తరణలో ప్రభావితమైన 99 ఇళ్లకు స్ట్రక్చరల్ కాంపెన్సేషన్ అందించినట్లు వెల్లడించారు. సింహాచలం గిరి ప్రదక్షిణ నాటికి ఈ రహదారిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేశారని గణబాబు తెలిపారు. ఈ ఏడాది గిరి ప్రదక్షిణకు సుమారు 10 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, వారికి ఈ రహదారి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం నేపథ్యంలో విశాఖపట్నంలో రహదారులు, ట్రాఫిక్ నిర్వహణ, ఇతర మౌలిక వసతుల విస్తరణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, నగర అభివృద్ధి పనులపై నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# కిడ్నీ బాధితులకు పరామర్శ

## పాల్గొన్న ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్

ఇచ్ఛాపురం (చైతన్యరథం): కవిటి మండలం బల్లిపుట్టుగ గ్రామంలో కిడ్నీ వ్యాధి బాధితులు జయసేన బిసాయి, సరస్వతి బిసాయి, ఎర్ర బృందావన్ ఇళ్ల వద్దకు వెళ్లి వారికి అందుతున్న వైద్య సదుపాయాలు, వారు పడుతున్న ఇబ్బందులు, నీతి ఆయోగ్ మెంబర్ డాక్టర్ నివాస రావు ఇచ్ఛాపురం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫర్మన్ అహ్మద్ ఖాన్ జాయింట్ కలెక్టర్ అప్పలరాజు, కళ్యాణ చక్రవర్తి కవిటి మండల తహసిల్దార్, విజయలక్ష్మి కవిటి సీహెచ్‌సీ హాస్పిటల్ సిబ్బంది డాక్టర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, సుమారు 50 మంది పాల్గొన్నారు.



జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం



# భోగాపురం ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సమీక్ష

## సమావేశంలో పాల్గొన్న బొడ్డు వెంకటరమణ చౌదరి

రాజానగరం (చైతన్యరథం): వచ్చే నెల భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి విచ్చేయనున్న నేపథ్యంలో, కార్యక్రమ విజయవంతానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో రుడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొన్నారు. ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా భోగాపురంలో చేపడుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించడం, సభను విజయవంతం చేయడం కోసం పార్టీ అధిష్ఠానం బొడ్డు వెంకటరమణ చౌదరిని పరిశీలకులుగా నియమించింది. ఈ సందర్భంగా సమావేశంలో సభ నిర్వహణ, కార్యకర్తల సమన్వయం, ప్రజల భాగస్వామ్యం, రవాణా, భద్రత, ఇతర ఏర్పాట్లపై సంబంధిత నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి సమగ్రంగా చర్చించి పలు సూచనలు చేశారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనను చారిత్రాత్మక విజయంగా నిలిపేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని బొడ్డు వెంకటరమణ చౌదరి పిలుపునిచ్చారు.

# గిరిజన విద్యార్థుల ఆరోగ్య భద్రతపై రాజీ ప్రసక్తి లేదు

## నిర్లక్ష్యానికి కారకులకుపై చర్యలు తప్పవు ఎమ్మెల్యే శిరీషా దేవి హెచ్చరిక



రంపచోడవరం (చైతన్యరథం): ఆశ్రమ పాఠశాలల్లో చదువుకునే గిరిజన విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి హెచ్చరించారు. వర రామచంద్ర పురం మండలం సోములగూడెం ఆశ్రమ పాఠశాలలో ఆదివారం ఆమె మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ ఆధ్వర్యంలో పర్యటించారు. సోములగూడెం ఆశ్రమ పాఠశాలలో అస్వస్థతకు గురై చింతూరు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఆమె పరామర్శించారు. ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పిల్లల ఆరోగ్య పరిస్థితిని, వారికి అందుతున్న వైద్యసేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులను కలిసి వారికి మనోధైర్యం కల్పించారు. విద్యార్థులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని, పూర్తి స్థాయిలో కోలుకునే వరకు వైద్యులు నిరంతరం పర్యవేక్షించాలని ఆసుపత్రి వైద్యాధికారులను ఆదేశించారు. అనంతరం సోములగూడెం ఆశ్రమ పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటశాల, నిత్యావసర సరుకులు స్టోర్ రూమ్‌లతో పాటు పరిసరాలను నిశితంగా పరిశీలించారు. వంట తయారీలో పరిశుభ్రత పాటించాలని, పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని మెనూ ప్రకారం అందించాలని సిబ్బందికి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా ముచ్చటించి, వారి ఆరోగ్య పరిస్థితి, పాఠశాలలో అందుతున్న వసతుల గురించి అడిగితెలుసుకున్నారు. గిరిజన విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతమైతే బాధ్యులపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, సొసైటీ అధ్యక్షులు గొంది చంద్రయ్య, బూత్ ఇంచార్జి బ్రహ్మయ్య, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పెనమలూరులో ఐటీ మంత్రి నారా లోకేష్ పర్యటన

పెనమలూరు (చైతన్యరథం): రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, ఆర్‌టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ సోమవారం కృష్ణా జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 9 గంటలకు ఉండవల్లి నివాసం నుంచి బయలుదేరి మంత్రి నారా లోకేష్, ఉదయం 9.40 గంటలకు కంకిపాడు మండలం ఏడుపుగల్లు క్రాస్ రోడ్డు వద్దకు చేరుకుంటారు. అక్కడ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలుకుతారు. అనంతరం ఉదయం 10.15 గంటలకు కంకిపాడు మండలం పునాదిపాడులోని జడ్పీ హైస్కూల్ జూనియర్ కళాశాలకు చేరుకుని, అక్కడ నూతనంగా నిర్మించిన జడ్పీ హైస్కూల్ జూనియర్ కళాశాల (బాలికల) భవనాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారు. మధ్యాహ్నం 12.15 గంటలకు కంకిపాడు మండలం గోసాల గ్రామానికి చేరుకుని కొంతసేపు విశ్రాంతి తీసుకుంటారు. అనంతరం మధ్యాహ్నం 1.00 గంటలకు కంకిపాడు గ్రామంలోని అయానా కన్వెన్షన్ సెంటర్కు చేరుకుని అక్కడ నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4.30 గంటలకు అయానా కన్వెన్షన్ సెంటర్ నుంచి బయలుదేరి సాయంత్రం 5.10 గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకుని కృష్ణా జిల్లా పర్యటనను ముగించనున్నారు.

# సూక్ష్మ పారిశ్రామికవేత్తలుగా స్వయం సహాయక సంఘాల మహిళలు

## పురపాలక శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వెల్లడి

నెల్లూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్" లక్ష్య సాధనలో భాగంగా స్వయం సహాయక సంఘాల ఎస్‌హెచ్‌జీ మహిళలను సూక్ష్మ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదించిన ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ సెంటర్ల ఏర్పాటుపై రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణతో విదేశీ ప్రతినిధులు, మెప్మా అధికారులు ఆదివారం సమావేశమయ్యారు. చింతారెడ్డి పాలెం లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కమీషనర్ నందన్ , మెప్మా నెల్లూరు ప్రాజెక్టు డైరెక్టర్ ఎం. కిరణ్ కుమార్, మెప్మా అధికారులు ఎల్‌హెచ్ బి. సుధాకర్, ఐబీ అంకయ్య, ఏఓ సుధాకర్, టీఈఆ (మార్కెటింగ్) కాంతయ్యతో పాటు విదేశీ ప్రతినిధులు హర్ష రెడ్డి, కార్తీక్ పత్తిపాటి, షణ్మిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా విదేశీ ప్రతినిధులు మాట్లాడుతూ ఎస్‌హెచ్‌జీ మహిళలు కేవలం ఉత్పత్తులు తయారు చేయడానికే పరిమితం కాకుండా ప్రాసెసింగ్, బ్రాండింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్, మార్కెట్ లింకేజీల ద్వారా స్వయం ఉపాధి పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ఈ నమూనాను రూపొందించినట్లు మంత్రికి వివరించారు. స్వయం బ్రాండ్ కింద నాణ్యమైన ఉత్పత్తులను రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా మార్కెట్ చేయడం ద్వారా మహిళలకు స్థిరమైన ఆదాయం, రైతులకు మెరుగైన ధరలు, స్థానిక ఉత్పత్తులకు విలువ ఆధారిత మార్కెట్‌ను కల్పించవచ్చని తెలిపారు. పైలట్ ప్రాజెక్టుగా నెల్లూరు, గుంటూరు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ప్రాసెసింగ్ ప్యాకేజింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి, అనంతరం రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరించే కార్యాచరణను కూడా మంత్రికి వివరించారు. ఈ ప్రాజెక్టు మహిళా సాధికారత, స్థానిక ఉపాధి కల్పన, విలువ ఆధారిత వ్యవసాయ ఉత్పత్తుల ప్రోత్సాహం, గ్రామీణ ఆర్థికాభివృద్ధికి దోహదపడటంతో పాటు "ఆత్మనిర్భర్ ఆంధ్రప్రదేశ్" లక్ష్య సాధనకు బలమైన మద్దతుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతిపాదనలోని అంశాలను మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆసక్తిగా పరిశీలించి, ఎస్‌హెచ్‌జీ మహిళల ఆదాయాన్ని పెంచే విధంగా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఉన్న ఈ నమూనాపై అధికారులతో సానుకూలంగా చర్చించారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడే ఇటువంటి వినూత్న కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశం రాష్ట్రంలో మహిళల ఆర్థిక సాధికారత, గ్రామీణ పారిశ్రామిక అభివృద్ధి, అలాగే "ఒక కుటుంబం నియోజకవర్గానికో ఒక పారిశ్రామికవేత్త" లక్ష్య సాధన దిశగా కీలక ముందడుగుగా నిలిచిందని అధికారులు తెలిపారు.



# ప్రజాబంధు ప్రగడ కోటయ్య

## నివాళులు అర్పించిన చీరాల శాసనసభ్యుడు మద్దులూరి మాలకొండయ్య

చీరాల (చైతన్యరథం): ప్రజాబంధు ప్రగడ కోటయ్య జయంతి సందర్భంగా మహనీయుడి విగ్రహానికి పూలమాల ఎమ్మెల్యే మద్దులూరి ఘనంగా నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేషమైన సేవలు అందించి చేనేత పరిశ్రమ మనుగడకు, వ్యవసాయ రంగానికి ఎనలేని కృషి చేసి ధన్యజీవిగా కీర్తించబడి జన్మ చరితార్థం చేసుకున్నారన్నారు. వారి అడుగుజాడలో పయనించి వారి ఆశయాల సాధనకు కృషి చేస్తామని అన్నారు.





# కృష్ణా డెల్టాకు సంజీవని పట్టిసీమ

**చంద్రబాబు ముందుచూపుతో కృష్ణా డెల్టా సస్యశ్యామలం, నిర్మాణం నాడు విమర్శించిన వైసీపీ నేతలు,**
**వర్షాభావ పరిస్థితుల్లోనూ వ్యవసాయానికి అండగా నిలుస్తోంది,**
**శివగంగ బొబ్బిలి వాగు మరమ్మతు పనులకు శంకుస్థాపనలో మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందు చూపునకు, రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి పట్టిసీమ ప్రత్యక్ష నిదర్శనమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం నియోజకవర్గం పరిధిలోని శివగంగ-బొబ్బిలివాగు డ్రెయిన్ మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ బందరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.6.50 కోట్ల వ్యయంతో కాలువలు, డ్రెయిన్ల మరమ్మతులు పూర్తి చేశాం. ఇప్పుడు రూ.25 లక్షల వ్యయంతో చేపట్టిన మరమ్మతు పనులతో ఈ ప్రాంతం మొత్తం సస్యశ్యామలం అవుతుంది. ఈ డ్రెయిన్ పనులు త్వరితగతిన పూర్తి చేసి సాగుకు అనుకూల వాతావరణం కల్పిస్తాం. రైతుల భాగస్వామ్యంతో పనుల్ని వేగవంతం చేస్తాం. శివగంగా బొబ్బిలి వాగు డ్రైన్ మరమ్మత్తుల వల్ల మచిలీపట్నంతో పాటుగా చల్లపల్లి, పెదన నుండి శివగంగ కు వచ్చే డ్రైన్ వాటర్ పారుదలకు ఆటంకాలన్నీ తొలగిపోతాయి. ఎల్‌నినో వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో ప్రత్యామ్నాయ చర్యలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. 12 సంవత్సరాల క్రితం పట్టిసీమ ప్రాజెక్టును ప్రారంభిస్తే వైసీపీ నేతలు నానా యాగీ చేశారు. రక రకాలైన విమర్శలు చేశారు. కానీ చంద్రబాబు నాయుడు పట్టుదలతో పట్టిసీమను పూర్తి చేశారు. ఫలితంగా కృష్ణా డెల్టా సస్యశ్యామలమయ్యింది. అదే ముందు చూపు ఉన్న నాయకుడికి ఉన్న దార్శనికత అని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో.. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, కృష్ణా జిల్లా గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని, టిడిపి నగర అధ్యక్షులు లోగిశెట్టి వెంకటస్వామి, క్లస్టర్ ఇంచార్జులు పిప్పళ్ళ వెంకన్న, లంకె శేషగిరి, నీటి సంఘం అధ్యక్షులు తూమాటి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు తదితర కూటమి నాయకులు అధికారులు రైతులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు వెల్లడి**



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గంలోని బ్రాహ్మణుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం సొసైటీపేటలో శ్రీ గాయత్రి అమ్మవారి దేవస్థానం కమిటీ, గన్నవరం బ్రాహ్మణ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆషాఢ మాస కార్యక్రమం, బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని బ్రాహ్మణుల ఆర్థికాభివృద్ధి కోసం రూ.20.50 లక్షల రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. బీమా పథకం ప్రతి కుటుంబానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రూ.600 సభ్యత్వంతో సహజ మరణానికి రూ.50 వేల ఆర్థిక సాయం, ప్రమాద బీమా ప్రయోజనాలు లభిస్తాయని వివరించారు. సభ్యత్వ రుసుము చెల్లించలేని నిరుపేదలకు తానే స్వయంగా ఆ మొత్తం చెల్లిస్తానని హామీ ఇచ్చారు. బ్రాహ్మణ సమాజం కోరిన కళ్యాణ మండపం నిర్మాణానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అనువైన స్థలాన్ని పరిశీలించాలని ఎంఆర్ఓను ఆదేశించినట్లు తెలిపారు. త్వరలోనే ఈ అంశంపై చర్యలు ప్రారంభిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా సమాజానికి అండగా నిలుస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని రుణాలు నియోజకవర్గానికి వచ్చేలా కృషి చేస్తానన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సహకారంతో మరింత లబ్ధి చేకూరేలా ప్రయత్నిస్తానని తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే శ్రీ గాయత్రి అమ్మవారికి నిర్వహించిన ఆషాఢ సారె మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి ఫణికుమార్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం (బోస్), గన్నవరం గ్రామ టిడిపి అధ్యక్షులు జాస్తి శ్రీధర్, గన్నవరం బ్రాహ్మణ పరిషత్, గాయత్రి మందిర పరిషత్ చైర్మన్ కె.వి.ఆర్ కిషోర్, ఆలయ కమిటీ కార్యదర్శి ఎస్.వి.జి కృష్ణ, కమిటీ ట్రెజరర్ ఎస్. రవికుమార్, కూటమి నాయకులు జాస్తి మురళి, మోదుగుమూడి సత్యనారాయణ, మద్దినేని వెంకటేశ్వరరావు, చిమటా రవివర్మ, బుస్సే నాగప్రసాద్, చల్లగుల్ల సందీప్, కొసరాజు సాయిరాం, బుస్సే సరిత, ఆళ్ల దమయంతి, దేవినేని సులోచన, జాస్తి తాతారావు, నసరత్ బేగం, కంచర్ల సూర్యప్రకాష్, కంభంపాటి దత్త సాయిరాం మరియు అమ్మవారి భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జోగీ.. గర్జన పేరుతో బీసీలకు దగా చేయొద్దు

**టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా**





విజయవాడ (చైతన్యరథం): మాజీ మంత్రి జోగి రమేష్ బీసీ గర్జన పెట్టి బీసీలకు చైతన్య పరుస్తానని మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ సివిల్ సప్లై డైరెక్టర్ లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ నేడొక ప్రకటనలో ఎద్దేవా చేశారు. పెడన నియోజకవర్గం శాసనసభ్యునిగా గెలిచినప్పుడు జోగి రమేష్ సాటి కులస్తుల దగ్గరే చందాలు వసూలు చేసిన ఘనుడని, నియోజకవర్గ ప్రజలు గాని, కులస్తులు గాని ఏ పనికి వెళ్ళినా ఆ పనికి తగ్గట్టుగా కమిషన్లు వసూలు చేసిన నీచపు చరిత్ర జోగి రమేష్ దని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాములో మంత్రిగా ఉండి మైలవరం నియోజకవర్గంలో కల్తీ లిక్కర్ వ్యాపారం చేసి కోట్లు సంపాదించిన వ్యక్తి జోగి రమేష్ అని, మంత్రి పదవిని అడ్డం పెట్టుకొని అగ్రిగోల్డ్ ఆస్తులపై కన్నేసి, ఆస్తులని దొడ్డి దారిన తన కుటుంబానికి రిజిస్ట్రేషన్ చేయించి, అడ్డంగా దొరికిపోయి జైలు ఊచలు లెక్క పెట్టాడని, కన్న కొడుకును కూడా ఈ అవినీతిలో భాగస్వామ్యుడిని చేసి జైలుకు పంపించిన వ్యక్తి జోగి రమేష్ అని అన్నారు. సాటి కులానికి చెందిన చిన్న కుర్రవాడిని వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రశ్నించినందుకు వైసీపీ నాయకులు నోట్లో గుడ్డలు కుక్కి, సజీవ దహనం చేస్తే, కనీస స్పందన లేని వ్యక్తి జోగి రమేష్ అని ఇటువంటి వ్యక్తి బీసీ గర్జన పెడతానని మాట్లాడుతుంటే కులస్తులే కాకుండా, సాటి ప్రజలు కూడా నవ్వుకుంటున్నారు అన్నారు. మీ నాయకుడు జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎంతమంది బీసీలను హతమార్చాడు, ఎంతమంది బీసీలపై అక్రమ కేసులు పెట్టాడు, ఎంతమంది బీసీల ఆస్తులు కొల్లగొట్టాడు మర్చిపోయావా జోగీ! తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు కొల్లు రవీంద్ర మీద,అచ్చం నాయుడు మీద అక్రమ కేసులు పెట్టి వేధించినప్పుడు నీ నోట బీసీ మాట ఎందుకు రాలేదు జోగి రమేష్ అని ప్రశ్నించారు. అధికారం పోయి, ప్రతిపక్ష హోదా కూడా లేకుండా, ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించిన తర్వాత నీకు బీసీలు గుర్తుకొచ్చారా జోగి రమేష్ అని ఎద్దేవా చేశారు. బీసీల గురించి మాట్లాడే అర్హత జోగి రమేష్ కి లేదన్నారు.శాసనసభ్యుడు కాకముందు నీ ఆస్తులు ఎంత, శాసనసభ్యునిగా పెడనలో గెలిచిన తర్వాత, మైలవరంలో మంత్రిగా పనిచేసిన తర్వాత నీ ఆస్తులు ఎంతో చర్చకి సిద్ధమా అని లుక్కా సవాల్ విసిరారు. స్వయానా నీ కోడలు నీపై గృహహింస కేసు, డౌరీ కేసు, హత్య నేరం కేసుపెట్టిన సంగతి రాష్ట్ర ప్రజలు మర్చిపోయారనుకున్నావ జోగి రమేష్! నీ కోడలతోనే ఛీకొట్టించుకున్న నువ్వు రాష్ట్రంలో ఉన్న బీసీలకు ఏం ఒరగబెడతవు జోగి అని ఎద్దేవా చేశారు.

అధికారంలో ఉన్నప్పుడు అధికార మదం నెత్తికి ఎక్కిన కళ్ళు కనబడక, బీసీలను కూడా అణగ తొక్కుతూ, వారి ఆస్తులు దోచుకుంటూ, నేర సామ్రాజ్యాన్ని సృష్టించుకుని ఇప్పుడు బీసీలపై మొసలి కన్నీరు కారుస్తుంటే రాష్ట్రంలో ఉన్న బీసీలందరూ నిన్ను ఛీదరించుకుంటున్నారన్నారు. నీ నాయకుడు జగన్ రెడ్డి మాయ మాటలు, మీలాంటి ఊసరవెల్లిలా మాయ మాటలు ప్రజలు నమ్మరని అన్నారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో ఉన్న బీసీలపై మీరు చేసిన దమనకాండ, హత్య రాజకీయాలు వీటన్నిటిపై సమాధానం చెప్పి, బీసీ లందరికీ క్షమాపణ చెప్పి, అప్పుడు గర్జన పెట్టుకోవాలని లేదంటే బీసీలందరూ నిన్ను రోడ్లపై తిరగనివ్వరని హెచ్చరించారు.

# నిరుపేదల ఆరోగ్యానికి సీఎం చంద్రబాబు భరోసా

**రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రతి పౌరుడికీ మెరుగైన వైద్య సదుపాయాలు అందించే విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం 39వ డివిజన్‌కు చెందిన చెన్నూరు నాగరాజు లివర్ మార్పిడి చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.6 లక్షల చెక్కును, గూడవల్లి గంగా నాగేంద్రరావు కుమార్తె మోకాలి చికిత్స నిమిత్తం రూ.20 వేల చెక్కును కుటుంబ సభ్యులకు అందించారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 918 మందికి రూ.8,64,48,239 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందించాం. ఎల్వోసీ ద్వారా కూడా వైద్యం చేయించుకున్న వారికి అండగా నిలిచామని మంత్రి పేర్కొన్నారు. వైద్యారోగ్య రంగాలకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించి పేదలకు అండగా నిలుస్తున్నామన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో తాజాగా సంజీవని కార్యక్రమం ప్రారంభించామన్నారు. ఎప్పుడు ఎక్కడ ఎలాంటి చికిత్స తీసుకున్నా అందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందిస్తామన్నారు. కుటుంబాలకు భరోసాగా ఉంటుందన్నారు. ప్రజలకు అండగా నిలుస్తూ అవసరమైన ఆర్థిక భరోసా కల్పించడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుంచి నలభై రోజులు ప్రజల్లోనే...

## శ్రేణులకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు పిలుపు




కందుకూరు (చైతన్యరథం): రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమం ద్వారా సోమవారం నుంచి 40 రోజుల పాటు కూటమి పార్టీల నేతలు అందరూ ఇంటింటి ప్రచారంలో పాల్గొనాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మండల, గ్రామ, వార్డు అధ్యక్షులు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు ప్రతిరోజు 30 ఇళ్లకు వెళ్లి, కరపత్రాలు అందించడంతోపాటు పథకాల గురించి వివరించాలని సూచించారు. అలాగే మై టీడీపీ యాప్‌లో కూడా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంపై నేతలకు అవగాహన కల్పించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ ఈ రెండేళ్లలో నెరవేర్చాం. ఎన్టీఆర్ భరోసా, తల్లికి వందనం, స్త్రీ శక్తి, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మత్స్యకార భరోసా, అన్నదాత సుఖీభవ, ముఖ్యమంత్రి సహాయ నిధి, నేతన్న సేవలో, ఆటో డ్రైవర్ సేవలో, ఎన్టీఆర్ వైద్య సేవ లాంటి పథకాలన్నీ ప్రజలకు విస్తృతంగా ఉపయోగపడుతున్నాయని ఎమ్మెల్యే చెప్పారు. కందుకూరు నియోజకవర్గంలో ఈ రెండేళ్ల కాలంలో 660 కోట్లతో అభివృద్ధి, 1260 కోట్లతో సంక్షేమ పథకాలు అమలు జరిగాయని ఎమ్మెల్యే వివరించారు. చెప్పిన దానికంటే ప్రజలకు చాలా ఎక్కువ చేస్తున్నామని, అవన్నీ చెప్పుకోవాల్సిన బాధ్యత నేతలపై ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఏ పార్టీలోనైనా విభేదాలు, అసంతృప్తులు సహజం. కానీ మంచి చేసే నాయకుడి వెనకే ప్రజలు ఉంటారని గుర్తుంచుకోండి. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలు తీర్చేందుకు కృషి చేయండి. నాయకులంతా ఐకమత్యంతో ప్రజల్లోకి వెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు బ్రహ్మాండంగా పరిపాలిస్తున్నారు. ముఖ్యంగా పారిశ్రామిక రంగంలో రాష్ట్రం దూసుకుపోతోంది. హార్టికల్చర్ హబ్ ద్వారా త్వరలో కందుకూరు నియోజకవర్గానికి 30 నుంచి 40 కోట్ల రూపాయల నిధులు రాబోతున్నాయి... అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, జనిగర్ల నాగరాజు, పూరిమిట్ల గురునాథం, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, మాదాల లక్ష్మీనరసింహం, దాంట్లో నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, జనసేన నాయకులు మదన్, టీడీపీ సీనియర్ నాయకులు కంద్రా మాల్యాద్రి, పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీను, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర కమిటీ నాయకులు బెజవాడ ప్రసాద్, షేక్ రఫీ, నాదెళ్ల రమణయ్య, పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, పార్లమెంట్ కమిటీ సభ్యులు చదలవాడ కొండయ్య, షేక్ రూబీ, మద్దసాని మహేంద్ర, దార్ల ఎలమందమ్మ, నియోజకవర్గ కమిటీల నాయకులు కల్లూరి శైలజ, ముచ్చు శ్రీను, అల్లం వెంకటేశ్వర్లు, షేక్ నాయబ్ రసూల్, షేక్ మున్నా, పొడపాటి మహేష్, పూరిమిట్ల మాల్యాద్రి, క్లస్టర్ ఇన్చార్జులు కాకుమాని హర్ష, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, వంకాయలపాటి మాల్యాద్రి, వడ్డేళ్ళ రవిచంద్ర, బొద్దులూరి కొండలరావు, గొంది నరసింగరావు, చిత్తారు మల్లికార్జున, ఉమ్మనేని సుబ్బారావు, బెల్లం కృష్ణమోహన్, పోలుబోయిన శ్రీను, వాసు, పలు కమిటీల నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ఇంటింటా ప్రచారంలో కార్యకర్తలంతా పాల్గొనాలి : పరిటాల శ్రీరామ్ పిలుపు

ధర్మవరం (చైతన్యరథం): ఈనెల 27వ తేదీ నుంచి జరగనున్న ఇంటింటా ప్రచారం కార్యక్రమంలో కార్యకర్త దగ్గర నుంచి ప్రతి నాయకుడు హాజరు కావాలని ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. ధర్మవరం, ఎర్రగుంటలోని పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. అబ్జర్వర్ సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో కలిసి కార్యక్రమం గురించి శ్రీరామ్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జిలు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల అరాచకపాలనలో రాష్ట్రం ఆర్థికంగా నష్టాల్లో కూరుకుపోయినప్పటికీ.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారన్నారు. రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు. తాజాగా తల్లికి వందనం ద్వారా 67లక్షల మందికి పైగా విద్యార్థులకు 10వేల 120కోట్ల రూపాయలు అందజేశారన్నారు. దీని వలన ప్రతి ఇంటా లబ్ధి జరిగిందన్నారు. ఇలాంటి అనేక కార్యక్రమాలు మనం చేస్తున్నా.... దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వెనుకబడ్డామన్నారు. ఈ కార్యక్రమంలో కింది స్థాయి కార్యకర్త దగ్గర నుంచి ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. ప్రతి గడప వద్దకు వెళ్లి మనం చేసిన కార్యక్రమాల గురించి కనీసం 5నిమిషాలు ఉండి వివరించాలని సూచించారు.



# సౌత్ మోపూరు పెద్దదిక్కును కోల్పోయింది

## కామ్రేడ్ పముజులకు మంత్రి నారాయణ నివాళి

నెల్లూరు (చైతన్యరథం): భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) సీనియర్ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘ రాష్ట్ర మాజీ అధ్యక్షులు పముజుల దశరథ రామయ్య మృతి పట్ల రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సంతపేటలోని సీపీఐ కార్యాలయంలో ప్రజల సందర్శనకోసం ఉంచిన పముజుల దశరథ రామయ్య భౌతిక కాయాన్ని ఆదివారం మంత్రి నారాయణ సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, పముజుల దశరథ రామయ్య మృతి నెల్లూరు జిల్లాకు తీరని లోటని అన్నారు. సుమారు 40 సంవత్సరాల పాటు సౌత్ మోపూరు గ్రామానికి సర్పంచ్‌గా, ఎంపీటీసీగా సేవలందించి ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. పేదల పక్షాన నిలబడి భూ పోరాటాల్లో తనదైన పాత్ర పోషించారని, సామాన్య కార్యకర్తగా సీపీఐలో ప్రస్థానం ప్రారంభించి ప్రజానాయకుడిగా ఎదిగిన అరుదైన వ్యక్తిగా గుర్తింపు పొందారని తెలిపారు. నెల్లూరు జిల్లా రాజకీయాల్లో ఆయన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. పముజుల దశరథ రామయ్య మృతితో సౌత్ మోపూరు గ్రామం పెద్దదిక్కును కోల్పోయిందన్నారు.. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని వారికి భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. మంత్రితో పాటు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, సిటీ టీడీపీ నేతలు పముజులకు నివాళులు అర్పించారు.

# పేదల హక్కుల పరిరక్షణే ఆయన ఉద్యమ నేపథ్యం

## కామ్రేడ్ పముజులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతకు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నివాళు లర్పించారు. నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో తనదైన ముద్ర వేసిన సీనియర్ నాయకులు కామ్రేడ్ పముజుల దశరథరామయ్య (94) పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కొనియాడారు. నెల్లూరు రూరల్ పరిధిలోని సౌత్ మోపూర్ గ్రామంలో సిపిఐ సీనియర్ నేత పముజుల దశరథరామయ్య భౌతిక కాయానికి ఆదివారం ఆయన నివాళులర్పించారు. నెల్లూరు జిల్లాలో కమ్యూనిస్టు పార్టీని బలంగా నిర్మించడంతోపాటు పేద ప్రజల హక్కుల కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. ప్రజా ఉద్యమాల్లో పముజుల అగ్ర భాగాన నిలిచి ఎంతోమంది పోరాట యోధులకు స్ఫూర్తిగా నిలిచిపోయారన్నారు. ఆయన లేని లోటు ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు. పముజుల దశరథ రామయ్య కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.



# ప్రజల్లోకి రెండేళ్ల సంక్షేమాభివృద్ధి విజయాలు

## శ్రేణులకు టీడీపీ ప్రజాప్రతినిధుల పిలుపు

టంగుటూరు (చైతన్యరథం): తూర్పునాయుడుపాలెంలోని దామచర్ల కంపెనీలో నిర్వహించిన కొండపి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు కనిగిరి శాసనసభ్యుడు ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డితో కలిసి రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ జోనల్ కో ఆర్డినేటర్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ విజయోత్సవాలు, లబ్ధిదారుల వివరాలు, ఫొటోలను మై టీడీపీ యాప్‌లో క్రమబద్ధంగా నమోదు చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొండపి నియోజకవర్గం లోని మండల, గ్రామ స్థాయి నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జులు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# విద్యాసంస్థల్లో రాజకీయాలు లేకుండా చేసిన మంత్రి లోకేష్

## కురుగుంట కస్తూర్బా కళాశాల నూతన భవనాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేరేందుకు విద్యార్థులు పోటీ పడే పరిస్థితి వచ్చిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ పరిధిలోని కురుగుంట గ్రామ సమీపంలో కస్తూరీబా గాంధీ బాలికల జూనియర్ కళాశాల నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కళాశాలకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. 1కోటి 60లక్షల ఏ.డబ్ల్యు.పి నిధులతో నిర్మించిన కళాశాల నూతన భవనాలను ప్రారంభించారు. అనంతరం తరగతి గదులు, టాయిలెట్స్, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ లాబ్ ను పరిశీలించారు. విద్యార్థినులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. కస్తూర్బా పాఠశాలలో అభివృద్ధి పనులకు 50వేల రూపాయలు విరాళం అందించారు. ఆ తర్వాత కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో 5గురుకుల జూనియర్ కళాశాలల్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. అంతేకాకుండా అత్యాధునిక సౌకర్యాలు ఏర్పాటు చేశామని, ఈ కళాశాలల్లో చేరేందుకు విపరీతమైన పోటీ ఉందని అన్నారు. తమ వద్దకు వచ్చి ఫలానా కళాశాల, పాఠశాలలో చేరేందుకు సిఫార్సు చేయమని అడిగే పరిస్థితి వచ్చిందన్నారు. దీనికి ప్రధానమైన కారణం విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ తీసుకొచ్చిన మార్పులు అని అన్నారు. గతంలో పిల్లల చదువుకునే పుస్తకాలు, చివరికి బెల్టుల మీద కూడా జగన్ రెడ్డి బొమ్మ వేసుకున్నాడని విమర్శలు చేశారు. అందుకే అలాంటి వాటికి తావు లేకుండా సర్వేపల్లి రాధాకృష్ణ, డొక్కా సీతమ్మ వంటి గొప్ప వారి పేర్లతో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గతంలో కంటే నాణ్యమైన విద్యా కిట్లు అందజేస్తున్నారన్నారు. విద్యా సంస్థల్లో ఎక్కడా రాజకీయాలకు తావు లేకుండా మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకున్నారన్నారు. తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ అందుతోందని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఈరోజు ఏ విద్యార్థి ఇంట చూసిన సంతోషం కనిపిస్తోందని ఏ తల్లిని అడిగినా ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రూ.1.70కోట్లతో ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో, రూ.2.50 కోట్లతో కస్తూరీబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. అంతేకాకుండా ప్రతి విద్యా సంస్థలకు సోలార్ ఏర్పాటు చేశారని వేడి నీరు అందుతోందన్నారు. మరోవైపు పాఠశాలల్లో దొడ్డు బియ్యం స్థానంలో నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇన్ని మంచి కార్యక్రమాలు చేసినప్పుడు విద్యార్థులు కూడా క్రమశిక్షణగా చదువుకొని ఉన్నత స్థానానికి వెళ్లాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.





## అక్రమ లేఔట్లలో స్థలాల కొనుగోలు చేయొద్దు : వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్

విశాఖపట్టణం (చైతన్యరథం): విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో అనుమతులు లేని అక్రమ లేఔట్లలో స్థలాలను కొనుగోలు చేసి తదుపరి ఇబ్బందులకు గురికావద్దని వీఎమ్మార్డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ ఒక ప్రకటనలో ప్రజలకు సూచించారు. భవిష్యత్తు ఆర్థిక అవసరాల కోసం అదేవిధంగా సొంత ఇంటి కలను నెరవేర్చుకునే దిశగా చాలామంది ప్రజానీకం అప్రూవల్ లేని స్థలాలు తక్కువ ధరకు వస్తున్నాయని కొనుగోలు చేస్తున్నారని, కొంతమంది వ్యక్తులు లేదా సంస్థలు సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా లేఔట్లు అభివృద్ధి చేసి, ఆకర్షణీయమైన ప్రకటనల ద్వారా ప్రజలను మోసగించే ప్రయత్నాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అటువంటి లేఔట్లలో స్థలాలు కొనుగోలు చేస్తే భవిష్యత్తులో చట్టపరమైన, ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. అందువల్ల, స్థలం కొనుగోలు చేసే ముందు ఆ లేఔట్‌కు సంబంధిత స్థానిక సంస్థల నుంచి అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని ధృవీకరించుకొని మాత్రమే అధికారిక అనుమతులు ఉన్న లేఔట్లలో మాత్రమే స్థలాలు కొనుగోలు చేసి, మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరుతున్నామన్నారు. లేఔట్‌కు చట్టబద్ధమైన అనుమతి లేకపోవడంవల్ల ఇంటి నిర్మాణానికి అనుమతి నిరాకరించే అవకాశం ఉంటుందన్నారు. చాలా బ్యాంకులు ఆమోదం లేని లేఔట్‌లలోని ప్లాట్లకు హోం లోన్ సౌకర్యం కల్పించదన్నారు. ఇటీవల భోగాపురం పరిసర ప్రాంతాల్లో అనేకమైన అనధికార లేఅవుట్ల చాలా వెలుస్తున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందని, ఇకపై ఇటువంటి అక్రమ లేఔట్ల, అక్రమ భవన నిర్మాణాల నియంత్రణ లో కఠినముగా వ్యవహరిస్తుందన్నారు.

# ఎస్సీపాలెంలో వైసీపీ మటాష్!

## ఎమ్మెల్యే కందుల సమక్షంలో భారీగా టీడీపీలో చేరికలు

మార్కాపురం (చైతన్యరథం): ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమక్షంలో తర్లుపాడు మండలంలోని కేతగుడిపి గ్రామం ఎస్సీ పాలెం చెందిన మాజీ ఎంపీటీసీ బేతం ఆశీర్వాదం ఆధ్వర్యంలో 40 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు వారందరికీ మెడలో పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి మార్కాపరం నియోజకవర్గంలో శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి పార్టీలో చేరుతున్నామని అన్నారు. పార్టీలో చేరిన వారిలో కేతగుడిపి మాజీ ఎంపీటీసీ బెతం ఆశీర్వాదం, బేతం గురవయ్య, బెతం రూబేను, బెతం రంగయ్య, బెతం బాబు, బెతం వెంకటస్వామి, బెతం వెంకట్, బెతం పీటర్ పాల్, బేతం చిన్న వెంకటస్వామి, బేతం సంతు, బెతం చిన దానియేలు, గుడిమెట్ల డానియల్ బాబు, పి బాబురావు, పి రమేష్ బాబు, టి జానీ, పి విజయ, పి నాగరాజు, పి జాను, పులుకూరి కొండయ్య, పెరికే జెస్టర్ బాబు, పెరికే కిషోర్, బి వెంకటయ్య, బి లక్ష్మయ్య, బి పిచ్చయ్య, బి గురవయ్య, కటికల యెహోను, బెతం మోహన్ రావు, బేతం బాలయ్య తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం జిల్లా ఏర్పాటుతో ఈ ప్రాంతంలో రైతులు బాగుపడతారని హార్టికల్చర్ హబ్ ద్వారా ప్రతి రైతు లక్షాధికారిగా మారతారని, సూర్యఘర్ పథకము ద్వారా ప్రతి ఎస్సీలకు గృహాలకు సోలార్ సెట్లను ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని తద్వారా ఒక రూపాయి కూడా విద్యుత్ బిల్లు కట్టనవసరం లేదని భవిష్యత్తులో ఇది ఒక ఆదాయ వనరుగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# వైసీపీ నుండి టీడీపీలోకి భారీ చేరికలు

## కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి




మార్కాపురం (చైతన్యరథం): అర్ధవీడు మండలం మాగుటూరు పంచాయతీ రంగాపురం గ్రామంలో రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి, పేదలకు అందించే పథకాలకు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గ్రామాలకు చేస్తున్న అభివృద్ధిని తెలుసుకొని మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి ఆంజనేయులు, పార్లమెంట్ ట్రెజరర్ అంబవరం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రగుంట్ల రాజన్న, కన్నెం కాశన్న, పేర్నపాటి రామ సుబ్బయ్య , కేశనపల్లి వెంకటేష్ చౌదరి, క్రిష్ణ, గంగుల పోలురాజు మండల పార్టీ కన్వీనర్ సర్వేశ్వరరావు, ఆధ్వర్యంలో సభ్యులు కలిసి మొత్తం 65 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ ను వీడి తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి చేతుల మీదుగా వారికి పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీ లోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, గ్రామాభివృద్ధే లక్ష్యంగా టిడిపి పనిచేస్తుందని, పార్టీని బలోపేతం చేయడంలో కొత్తగా చేరిన కుటుంబాలు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల విశ్వాసంతో టిడిపిలో చేరినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో గ్రామంలో పార్టీ మరింత బలపడుతుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ చేరికలతో అర్ధవీడు మండలంలో టిడిపి బలం మరింత పెరిగిందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆధ్వర్యంలో ప్రసాద్, పిచ్చయ్య, రామ నాయక్, చిన్న మస్తాన్, కాశీంరెడ్డి, పుల్లారెడ్డి , కాశిరెడ్డి, నల్లబోతుల అనిల్, అల్లూరయ్య, బుజ్జి, తదితరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరినారు

# కళా ప్రవాహం

- కమ్మింగ్, జార్జియాలో ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు
- పరంపర ఫౌండేషన్, అయాన డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కార్యక్రమం





**కమ్మింగ్(జార్జియా):** పరంపర ఫౌండేషన్, ప్రముఖ అయాన డాన్స్ అకాడమీ సహకారంతో కమ్మింగ్, జార్జియాలోని బంజారా బాంక్వెట్స్ వేదికగా "ప్రవాహ" పేరుతో ఒక వినూత్న ఇంటరాక్టివ్ నృత్య ప్రదర్శన నిర్వహించింది. అట్లాంటా పరిసర ప్రాంతాల భారతీయ సమాజం నుంచి పెద్దసంఖ్యలో ప్రేక్షకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. "ప్రవాహ" అనే పేరుకు తగినట్లుగానే జీవితం, భక్తి, దైవశక్తి అనే శాశ్వత ప్రవాహాన్ని భారతీయ శాస్త్రీయ నృత్య సంప్రదాయాల ఆధారంగా నృత్యం, ప్రత్యేక్ష సంగీతం, కథా విన్యాసాల సమ్మేళనంగా అద్భుతంగా అవిష్కరించారు.

### కళాకారులు-ప్రేక్షకుల మధ్య ఆధ్యాత్మిక సంభాషణ

సాధారణ నృత్య ప్రదర్శనలను భిన్నంగా ప్రవాహ ప్రత్యేకత, దాని ఇంటరాక్టివ్ రూపకల్పనలో కనిపించింది. కళాకారులు, ప్రేక్షకులకు మధ్య ఒక ఆధ్యాత్మిక సంభాషణగా రూపొందించిన ఈ కార్యక్రమంతో ప్రతి ప్రదర్శన వెనుక ఉన్న తాత్విక భావాలను ప్రేక్షకులు ప్రత్యేకంగా తెలుసుకునే అవకాశం దల్పించారు. భారతీయ సంప్రదాయాల శాశ్వత విలువలను కళ ద్వారా అనుభూతి చెందేలా ఈ ప్రదర్శన సాగింది. ఆయన డాన్స్ ఎన్సెంబుల్ సభ్యులు సమూహ నృత్యాలు, ఏకపాత్ర, ద్విపాత్ర ప్రదర్శనలు, భావప్రధానమైన అభినయాలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఆకుపచ్చ, నారింజ, ఎరుపు రంగుల సాంప్రదాయ వస్త్రధారణ, ఆలయా భరణాలతో అలంకరించుకున్న నర్తకులు అద్దాల వేదికపై దైవలీలలను, భక్తి ఘట్టాలను జీవం పోసినట్లుగా అవిష్కరించారు.

### ప్రధాన ఆకర్షణలు

అద్భుతమైన లయబద్ధ పాద విన్యాసాలు, సమన్వయంతో కూడిన నృత్య కదలికలు, ప్రేమ, విరహం, సమర్పణ వంటి భావోద్వేగాలను ప్రతిబింబించిన సన్నివేశాలు ప్రేక్షకులను అద్యంతం ఆకట్టుకున్నాయి. హాస్యం, కరుణ, భక్తి రసాల సమ్మేళనంగా సాగిన ప్రతి ప్రదర్శన ప్రారంభ ప్రార్థన నుంచి ముగింపు వరకు ప్రేక్షకులను కట్టిపడేసింది. సాయంత్రం 6:00 గంటల నుంచి 8:30 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన ప్రేక్షకులు హర్షధ్వానాలతో కళాకారులను అభినందించారు. పలువురు ఈ అనుభవాన్ని "హృదయాన్ని తాకినది", "ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించినది" అని అభివర్ణించారు.



### సాంస్కృతిక పరిరక్షణపై దృష్టి

పరంపర ఫౌండేషన్‌కు చెందిన ప్రమోద్‌రెడ్డి, అయాన డాన్స్ అకాడమీకి చెందిన మనోజ్ఞ బాలరాజు తమ సంస్థల లక్ష్యాలు, కార్యకలాపాలను వివరించి అట్లాంటా తెలుగు, భారతీయ సమాజం అందిస్తున్న ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్గనైజింగ్ టీమ్ సభ్యురాలు నీలిమ గడ్డమనుగు కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ, స్వచ్ఛంద సేవకులు, విరాళాలు అందించిన దాతలు, సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విదేశాల్లో పెరుగుతున్న భావితరాలకు భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించి ప్రోత్సహించాలనే ఫౌండేషన్ లక్ష్యానికి ఇటువంటి ప్రోత్సాహమే బలమని ఆమె పేర్కొన్నారు. అట్లాంటా పరిసర ప్రాంతాల్లోని పలు నృత్య అకాడమీలు, తెలుగు సంస్థలు ఉత్సాహంగా పాల్గొని అందించిన సహకారం ఈ కార్యక్రమాన్ని చిరస్మరణీయ విజయంగా నిలబెట్టిందని ఫౌండేషన్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో సహకరించిన వెంకట్ కుట్టువా (ఫోటోగ్రఫీ), రఘు వలుసాని (వీడియో గ్రఫీ), వేదిక భాగ స్వామి బంజారా బాంక్వెట్స్, అలంకరణ బాధ్యతలు నిర్వహించిన మయూరి క్రియేషన్స్ సంస్థలను పరంపర ఫౌండేషన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. కార్యక్రమ సమన్వయ బాధ్యతలను నీలిమ గడ్డమనుగు, సందీప్‌రెడ్డి గుండ్ల, నందా చాట్ల, స్నిగ్ధ నెల్లుట్ల, చంద్రశేఖర్ ఆల్తాటి విజయవంతంగా నిర్వహించారు. "ప్రవాహ" ద్వారా పరంపర ఫౌండేషన్ మరో సారి కళల శక్తిని చాటుతూ ప్రవాస భారతీయులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి అనుబంధాన్ని మరింత బలోపేతం చేసింది. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలతో ముందుకు వస్తామని ఫౌండేషన్ ప్రకటించింది.





# కెనడా టు ఇండియా

- లగ్జరీ లైఫ్ వదిలి వృద్ధ తల్లిదండ్రుల కోసం స్వదేశానికి
- వీడియో కాల్స్ కంటే ప్రత్యక్ష సాన్నిహిత్యమే మిన్న
- సోషల్ మీడియాలో రమేష్ ఎన్ఎన్ పోస్ట్ వైరల్
- నెటిజన్ల నుంచి ప్రశంసల వర్షం
- భావోద్వేగానికి లోనవుతున్న ఎన్ఆర్ఐలు



**కెనడా:** ఉన్నత చదువులు..విలాసవంతమైన జీవితం..వేల డాలర్ల జీతం కోసం విదేశాలకు వెళ్లి స్థిరపడటం ఈనాటి యువతలో సర్వసాధారణంగా మారింది. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను వదిలేసి విదేశాల్లో స్థిరపడే నేటి రోజుల్లో వారిని కంటికి రెప్పలా చూసుకునేందుకు భారత్ వచ్చాడు ఓ ఐటీ ఉద్యోగి. విదేశీ హోదా, సుఖవంతమైన జీవితాన్ని సైతం త్యాగం చేసిన ఆ భారతీయ టెక్నోక్రాట్ కథనం సోషల్ మీడియాలో నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది.

### లగ్జరీ లైఫ్ కంటే కుటుంబమే ముఖ్యం

ప్రస్తుతం బెంగళూరులోని 'కోర్ సెంట్రిక్' ఐటీ సంస్థలో ఇంజనీరింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న రమేష్ ఎన్ఎన్ వృద్ధాప్యంలో ఉన్న తన తల్లిదండ్రులను చూసుకునేందుకు కెనడాలో ఉద్యోగాన్ని వదిలేసి భారత్‌కు తిరిగివచ్చారు. తాను తీసుకున్న ఈ కఠిన నిర్ణయం వెనుక ఉన్న భావోద్వేగాన్ని ఆయన ఇటీవల తన లింక్డ్ ఇన్ ఖాతాలో పంచుకున్నారు. "వేల కిలోమీటర్ల దూరంలో ఉంటూ కేవలం వీడియో కాల్స్ ద్వారా పలకరించుకోవడం కంటే అనునిత్యం తల్లిదండ్రుల పక్కనే ఉంటూ వారి అవసరాలు చూసుకోవడం ఎంతో సంతృప్తి ఇస్తుంది. కుటుంబంతో గడిపే సమయాన్ని, ఆ మధుర క్షణాలను ఎప్పటికీ వాయిదా వేయలేం" అని భావోద్వేగంతో చెప్పుకొచ్చారు.


### నెటిజన్ల నుంచి విశేష స్పందన

రమేష్ పోస్ట్‌పై సోషల్ మీడియాలో విస్తృత చర్చ జరుగుతోంది. నిజమైన విజయం అంటే కేవలం విదేశాల్లో సంపాదించడం మాత్రమే కాదని, మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు తోడుగా నిలవడమేనని నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు. 2015లో అమెరికా నుంచి ఇండియాకు తిరిగి వచ్చిన మరొక టెకీ స్పందిస్తూ "మొదటి ఏడాది సర్దుబాటు కావడం కాస్త కష్టంగా ఉన్నా, ఆ తర్వాత ఇక్కడి జీవితంలో లభించిన ప్రశాంతత, తల్లిదండ్రులతో గడిపిన సమయం దేనితోనూ వెలకట్టలేనిది" అని తన అనుభవాన్ని పంచుకున్నారు.



### కుటుంబ బంధాల కన్నా అవి చిన్నవే

విదేశాలను వదిలిరావడంతో మౌలిక సదుపాయాలు, జీవనశైలి మార్పుల్లో మొదట్లో కొంత ఇబ్బంది అనిపించినప్పటికీ కుటుంబం ఇచ్చే తృప్తి ముందు అవన్నీ చిన్నవిగానే కనిపిస్తాయని రమేష్ పేర్కొన్నారు. అంతేకాకుండా భారత్‌కు తిరిగిరావడం వల్ల తన కెరీర్‌కు ఎటువంటి ఆటంకం కలగలేదని తెలిపారు. బెంగళూరులోని స్టార్టప్, టెక్నాలజీ వాతావరణం తనకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చిందని స్పష్టం చేశారు.



## అంతరిక్షం దారిలో భారత్..

### చౌరబాటుకు దారుల వెతుకులాటలో పాక్

**- రక్షణమంత్రి రాజ్‌నాథ్ ఎద్దేవా**

ఒక వైపు ఇన్నోవేషన్, స్టార్టప్‌లు, స్పేస్ మిషన్ల వైపు భారత్ అడుగులు వేస్తుంటే..మరోవైపు పాకిస్థాన్ మాత్రం చౌరబాటు మార్గాలను వెతుక్కుంటోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఎద్దేవా చేశారు. మనం డేటా సెంటర్లను నిర్మిస్తుంటే.. వాళ్లు ఉగ్రవాద కేంద్రాలను అభివృద్ధి చేసుకుంటున్నారన్నారు.ఆదేశంతో చర్చలంటూ జరిగితే అది పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే) కోసమే తప్ప మరే విషయంలోనూ జరగబోవని పేర్కొన్నారు. పీవోకేను పాక్ అక్రమంగా ఆక్రమించుకుందని మండిపడ్డారు. కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకొని యుద్ధ స్మారక చిహ్నం వద్ద మాట్లాడుతూ కేంద్ర మంత్రి ఈవ్యాఖ్యలు చేశారు. 1999లో కార్గిల్ యుద్ధంలో దేశం సాధించిన విజయాన్ని భారతమాత కిరీటంలో పొదిగిన వజ్రంగా అభివర్ణించారు.

పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తమ దేశ విధానంలో ఒక భాగంగా మార్చుకుందని రాజ్‌నాథ్‌సింగ్ దుయ్యబట్టారు. ఉగ్రవాదులను అడ్డు పెట్టుకొని.. భారత్‌ను బెదిరించడానికి ప్రయత్నిస్తే ఏమవుతుందో ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచమంతా చూసిందన్నారు.పాక్ చేసే ఏ దుస్సాహస చర్యకైనా.. వారి ఊహకందని రీతిలో మన సైన్యం ప్రతిస్పందిస్తుందన్నారు. కాశ్మీర్‌లోని ఉరిసెక్టార్‌లో దాడి తర్వాతజరిపిన సర్జికల్ స్ట్రైక్స్,పుల్వామా తర్వాత వైమానిక దాడులు, పహల్గాం దాడుల అనంతరం ఆపరేషన్‌సిందూర్..ఇలా ఉగ్రవాద చర్యలపై భారత్ తీవ్రంగా స్పందించిందని గుర్తుచేశారు. 27వ కార్గిల్ విజయ్‌దివస్ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్‌తో పాటు ఆర్మీ చీఫ్ జనరల్ ధీరజ్ సేథ్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, ఇతర ఆర్మీ అధికారులు అమరవీరులకు నివాళులర్పించారు.

## అటవీ సిబ్బంది గల్లంతు వ్యవహారం సుఖాంతం

**- 23 మంది అధికారులు సహా 26 మందీ క్షేమం**

అసోంలోని దిమా హసావో జిల్లాలో రెండు రోజుల క్రితం గల్లంతైన అటవీశాఖ అధికారులు, సిబ్బంది కథ సుఖాంతమైంది. అధికారిక విధుల్లో భాగంగా అడవిలోకి వెళ్లిన 23 మంది అటవీ అధికారులు, ముగ్గురు సహాయక సిబ్బందిసహా మొత్తం 26మంది సురక్షితంగా ఉన్నట్లు ఆ రాష్ట్ర అటవీశాఖ మంత్రి జయంత మల్లబారువా ఆదివారం అధికారికంగా వెల్లడించారు.

దిమా హసావో, కర్బి ఆంగ్లాంగ్, నాగాలాండ్ సరిహద్దు ప్రాంతాల్లోని దట్టమైన అడవుల్లో అధికారులు తరచూ పెట్రోలింగ్,కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తుంటారు. అలానే ఈ 23మంది అటవీ అధికారుల బృందం కూడా శుక్రవారం పెట్రోలింగ్, కూంబింగ్ ఆపరేషన్లతోపాటు అధికారిక అటవీ సర్వే నిర్వహించేందుకు వెళ్లింది.అయితే ఆప్రాంతంలో మొబైల్ నెట్‌వర్క్ కనెక్టివిటీ సరిగ్గాలేకపోవడంతో ఉండటంతో శుక్రవారం నుంచి అధికారులతో వారికి సంబంధాలు తెగిపోయాయి. రెండు రోజుల పాటు సిబ్బంది ఆచూకీ లభించకపోవడంతో అటవీశాఖ ఉన్నతాధికారుల్లో తీవ్ర ఆందోళనవ్యక్తమైంది.వెంటనే అప్రమత్తమైన యంత్రాంగం పెద్దఎత్తున గాలింపు చర్యలను చేపట్టింది. ఈ మూడు రోజులపాటు వారి సమాచారం తెలియకపోవటంతో అందరూ తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

కాగా, లాంగ్టింగ్ రేంజ్, మందర్‌దిసా రేంజ్, హాతిఖోలా రేంజ్, మైబోంగ్ రేంజ్‌లకు చెందిన ఈ సిబ్బంది అందరూ సురక్షితంగా ఉన్నట్లు సోషల్ మీడియా వేదికగా అటవీ శాఖ మంత్రి జయంత మల్లబారువా తెలిపారు. మారుమూల అటవీ ప్రాంతాల్లో కమ్యూనికేషన్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తిందని, గాలింపు చర్యల ద్వారా బృందాన్ని గుర్తించి సురక్షిత ప్రాంతానికి చేర్చామని ఆయన వెల్లడించారు. సిబ్బంది అందరూ క్షేమంగా తిరిగిరావడంతో అధికారులు, వారి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

# పారదర్శకంగా పరీక్షల నిర్వహణ

- సంస్కరణలపై సిఫార్సులకు హై పవర్డ్ టాస్క్‌ఫోర్స్
- వీడియో సందేశంలో ప్రధాని మోదీ వెల్లడి



దేశంలో పరీక్షల నిర్వహణ వ్యవస్థను పారదర్శకంగా మార్చేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ దుమారం రేపిన వేళ కేంద్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే పరీక్షా విధానంలో సంస్కరణలపై సిఫార్సులకు ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని నేతృత్వంలో హైపవర్డ్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఆదివారం రాత్రి ఓ వీడియో విడుదల చేశారు. దేశంలో పరీక్షల విధానాన్ని ఎలా మెరుగుపరచాలనే అంశంపై ఈ టాస్క్‌ఫోర్స్ సమగ్ర అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తుందని తెలిపారు.

### టాస్క్‌ఫోర్స్ ప్రధాన బాధ్యతలు

ఎన్టీఏ పరీక్ష వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడం, పరీక్షల్లో సాంకేతిక భద్రతను బలోపేతం చేయడం, పేపర్ లీకులు, మాల్‌ప్రాక్టీసులు అరికట్టేందుకు కొత్త వ్యవస్థలు రూపొందించడం, పరీక్షల నిర్వహణలో నిర్మాణాత్మక సంస్కరణలు సూచించడం, డిజిటల్ భద్రత, అభ్యర్థుల ధ్రువీకరణ, డేటా రక్షణకు అత్యాధునిక సాంకేతిక పరిష్కారాలు సిఫార్సు చేయడం, భవిష్యత్తులో జాతీయ స్థాయి పరీక్షలు పారదర్శకంగా, విశ్వసనీయంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించడం.

సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన వీడియో సందేశంలో ప్రధాని మాట్లాడుతూ.. దేశంలో పరీక్షల విధానాన్ని ఎలా మెరుగు పరచాలనే అంశంపై ఈ టాస్క్‌ఫోర్స్ సమగ్ర అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తుందని తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా భవిష్యత్‌లో నిర్వహించే పరీక్షలు పూర్తిగా విశ్వసనీయంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పలు కీలకచర్యలు చేపట్టిందని ప్రధాని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడిన వారు ప్రస్తుతం జైలులో ఉన్నారు. ఇలాంటి కేసుల విచారణను వేగవంతం చేసేందుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేశాం. అలాగే ప్రశ్న పత్రాల లీకేజీని అరికట్టేందుకు కఠినమైన చట్టం తీసుకురాబోతున్నాం. ఈ కొత్త చట్టాన్ని సోమవారం పార్లమెంట్‌లో ప్రవేశపెడతామని మోదీ వెల్లడించారు.

# నా మద్దతు విద్యార్థులకే

**- కలకలం రేపిన బీజేపీ మహిళా ఎంపీ కుమార్తె పోస్ట్**



బీజేపీ నేత, మాజీ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామాతో విద్యార్థుల ఆందోళనలకు ముగింపు పడినప్పటికీ ఈ అంశానికి సంబంధించి సోషల్ మీడియాలో మాత్రం తీవ్ర స్థాయిలో చర్చ కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో ఒడిశాకు చెందిన బీజేపీ ఎంపీ అపరాజితా సారంగి కుమార్తె అర్చితా సచిన్ రహర్ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ కలకలం రేపుతోంది. ప్రధాన్ రాజీనామాతో అర్చితా సంబరాలు చేసుకోవడం గమనార్హం. అర్చితా కుటుంబం ధర్మేంద్ర ప్రధాన్‌కు అండగా ఉంటే.. తన మద్దతు మాత్రం విద్యార్థులకేనంటూ ఆమె పోస్ట్ పెట్టింది. అయితే, కొన్ని గంటల్లోనే అర్చితా సోషల్ మీడియా ఖాతాలు కనిపించకుండా పోవడం గమనార్హం.

విద్యార్థులు, యువత చేపట్టిన భారీ నిరసనలతోనే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారంటూ అర్చితా పోస్టు చేయడం తో బీజేపీ నేతలు అసంతృప్తిగా ఉన్నారు. దీనిపై ధర్మేంద్ర ప్రధాన్ కార్యాలయం నుంచి ఓ విజ్ఞప్తి వచ్చిందని, దీంతో ఆ పోస్టును తొలగించాలని ఎంపీ తన కుమార్తెను కోరినట్లు సమాచారం. అయితే, అర్చితా మాత్రం అందుకు నిరాకరించినట్లు తెలిసింది. ఇదే విషయాన్ని చెబుతూ మరో పోస్టు చేసిన ఎంపీ కుమార్తె.. ఎట్టిపరిస్థితుల్లో దానిని తొలగించనని స్పష్టం చేశారు.

ఈ వివాదం సంచలనంగా మారిన కొద్దిసేపటికే అర్చిత ఇన్‌స్టాగ్రామ్ ఖాతా కనిపించకుండా పోవడం గమనార్హం.

ఈ పరిణామాల నేపథ్యంలోనే ఎంపీ అపరాజిత స్పందిస్తూ.. నైతిక బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం గొప్ప విషయమని, అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఆయనకు అండగా నిలుస్తానని పేర్కొంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు. సొంత అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించే హక్కు ప్రతిఒక్కరికీ ఉంటుందని, జెన్ జీ తరానికి చెందిన అర్చితాకు కూడా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసే హక్కు ఉందని ఎంపీ కార్యాలయం పేర్కొంది.

ఇదిలాఉంటే, అంతకుముందు అస్సాం మంత్రి కేశవ్ మహంతా కుమార్తె ఢిల్లీలో జరిగిన విద్యార్థి ఆందోళనల్లో పాల్గొనడం చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే.

# నమ్మకాన్ని నిలబెట్టుకుంటా


**- కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి**



తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తానని కేంద్ర విద్యాశాఖ మంత్రిగా నూతనంగా నియమితులైన ప్రహ్లాద్ జోషి అన్నారు. విద్యాశాఖ మంత్రిగా ఆదివారం ఆయన అదనపు బాధ్యతలు చేపట్టారు. ఎంతో వినయంతో ఈ బాధ్యతలను స్వీకరిస్తున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు.

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారానికి సంబంధించిన ఆందోళనలు తీవ్రమైన నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ సలహా మేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము.. ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు. కర్ణాటకకు చెందిన ప్రహ్లాద్ జోషి. ధార్వాడ లోక్‌సభ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ శాఖ మంత్రిగా ఉన్న ఆయన.. ఇకపై విద్యా శాఖ అదనపు బాధ్యతలను కూడా నిర్వర్తించనున్నారు.

## ఇకపై ఎన్నికల్లో పోటీ చేయను: సిద్ధరామయ్య



తాను 2028 అసెంబ్లీ ఎన్నికలతోపాటు ఇకపై ఏ ఇతర ఎన్నికల్లోనూ పోటీ చేయబోనని కర్ణాటక మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత సిద్ధరామయ్య ప్రకటించారు. రాజకీయ రంగం అవినీతిమయంగా మారిపోయిందని..తనకూ వయసు పైబడటం, అనారోగ్య కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం తనకు 79 ఏళ్లని.. తన పదవీకాలం ఇంకా ఏడాదిన్నర పాటు ఉందని పేర్కొన్నారు. అప్పటికి తన వయసు 81-82 ఏళ్లకు చేరుకుంటుందన్నారు. ఆరోగ్యం బాగాలేక పోవడంవల్ల మునుపటిలా అదేఉత్సాహంతో పని చేయడం ఇక సాధ్యంకాదని వెల్లడించారు. అయితే ప్రజా జీవితంలో చురుకుగా ఉంటూ ప్రజల తరపున గళం మాత్రం వినిపిస్తూనే ఉంటానని పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. 2028నాటికి తన రాజకీయ ప్రస్థానం 50 ఏళ్లకు చేరుకుంటుందని సిద్ధరామయ్య తెలిపారు. 1978లో తాలూకా బోర్డు సభ్యుడిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించానని.. దశాబ్దాల కాలంలో ఎన్నో విజయాలు, ఓటములు చవిచూశానని పేర్కొ న్నారు. ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో తానునమ్మిన సూత్రాలకు విరుద్ధం గా ఎప్పుడూ ప్రవర్తించలేదన్నారు. గతంలో తాను ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు నియోజకవర్గ ప్రజలే స్వచ్ఛందంగా డబ్బు సమకూర్చేవారని సిద్ధరామయ్య తెలిపారు.కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయిందని.. ఎన్నిక ల్లో పోటీ చేయాలంటే ప్రజలకు డబ్బు పంచాల్సిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు మద్దతుగా నిలిచిన కర్ణాటక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కొన్ని నెలల క్రితం సిద్ధరామయ్య స్వచ్ఛందంగా కర్ణాటక సీఎం పదవి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. అనంతరం ఆయనను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యుడిగా నియమిస్తు న్నట్లు

# తరుగుతున్న క్షిపణి నిల్వలు..

## భారీ దాడులపై వెనక్కి తగ్గిన ట్రంప్



ఇరాన్‌పై మరింత విస్తృత స్థాయిలో సైనిక దాడులు చేపట్టాలన్న ప్రణాళికను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాత్కాలికంగా నిలిపివేసినట్లు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. అమెరికా వైమానిక రక్షణ వ్యవస్థలకు అవసరమైన క్షిపణుల నిల్వలు వేగంగా తగ్గిపోతున్నాయని సీనియర్ సైనిక అధికారులు హెచ్చరించడంతోనే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

ఇరాన్‌పై యుద్ధాన్ని మరింత తీవ్రం చేయడం వల్ల క్షిపణుల నిల్వలు ప్రమాదకర స్థాయికి పడిపోతాయని ట్రంప్‌నకు అమెరికా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ సహా పలువురు సైనికాధికారులు వివరించినట్లు తెలుస్తోంది. దీంతో తక్షణమే పెద్ద ఎత్తున దాడులు మొదలుపెట్టకుండా వేచి చూడాలని నిర్ణయించినట్లు సమాచారం.

ప్రస్తుత యుద్ధంలో ఇరాన్ భారీ సంఖ్యలో డ్రోన్‌లను వినియోగిస్తోంది. ఒక్కో డ్రోన్ ధర కేవలం 20 వేల నుంచి 50 వేల డాలర్లలోపే ఉంటోంది. ఆ డ్రోన్‌లను ఎదుర్కోవడానికి అమెరికా వినియోగిస్తున్న ఒక్కో ఇంటర్‌సెప్టర్ క్షిపణి ధర మాత్రం 15 లక్షల డాలర్లకు పైనే ఉంటుంది. దీంతో అమెరికా భారీగా నష్టపోతోంది.

అంతే కాకుండా గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులు తీవ్రం చేయడంతో అమెరికాకు చెందిన అనేక స్థావరాలు దెబ్బతిన్నాయి. వాటిని రక్షించడానికి పేట్రియాట్ ఎయిర్ డిఫెన్స్ ఇంటర్‌సెప్టర్లు ఇతర ఆయుధాలను పెద్ద మొత్తంలో ఉపయోగించింది. ఫలితంగా ప్రస్తుతం ఆయా ఆయుధాల కొరత ఏర్పడింది. ఈ దాడులు ఇలాగే కొనసాగితే పశ్చిమాసియా దేశాల్లో సైనిక కార్యకలాపాలను పర్యవేక్షించే యూఎస్ సెంట్రల్ కమాండ్‌కు అందుబాటులో ఉన్న ఇంటర్‌సెప్టర్ నిల్వలు గణనీయంగా తగ్గిపోతాయని జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ జనరల్ డాన్ కెయిన్ హెచ్చరించినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి.

కాగా, ఇరాన్‌పై దాడులను పూర్తిగా విరమించలేదని, పరిస్థితులను బట్టి మళ్లీ దాడులను విస్తరించే అవకాశం ఉందని అమెరికా సైనికాధికారులు చెబుతున్నారు. అలాగే దౌత్యపరమైన చర్చలకు అవకాశం కల్పించేందుకు కూడా ఈ విరామాన్ని ఉపయోగించాలనే ఆలోచనలో ట్రంప్ ప్రభుత్వం ఉన్నట్లు పేర్కొన్నారు.

తాజాగా ఓ ఇంటర్వ్యూలో వైట్ హౌస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవెన్ చెంగ్ మాట్లాడుతూ యుద్ధాన్ని కొనసాగించడం కంటే ట్రంప్ దౌత్యపరమైన పరిష్కారాన్నే ఇష్టపడతారని పేర్కొన్నారు. కానీ గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగిస్తే మాత్రం అమెరికా తగిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. మరోవైపు యుద్ధం విషయంలో మధ్యవర్తిత్వం వహించాలంటూ తాజాగా ఖతార్, పాకిస్థాన్ దేశాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కోరినట్లు తెలుస్తోంది.

## ఇరాన్ స్కెచ్.. ఆఖరి నిమిషంలో విమానం మార్చిన ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ నెల ప్రారంభంలో టర్కీలో జరిగిన నాటో శిఖరాగ్ర సమావేశాన్ని ముగించుకుని తిరిగి వెళ్లే సమయంలో తన ప్రయాణ విమానాన్ని అత్యవసరంగా మార్చవలసి వచ్చింది. ఇరాన్ ప్రేరేపిత శక్తులు తనను టార్గెట్ చేశాయని తెలిసిన ట్రంప్ ప్రయాణానికి ముందు చివరి నిమిషంలో తన విమానాన్ని మార్చినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

ట్రంప్ టర్కీకి వెళ్లేటప్పుడు ఖతార్ ప్రభుత్వం బహుమతిగా ఇచ్చిన సరికొత్త 'బోయింగ్ 747-8' విమానంలో ప్రయాణించారు. అయితే భద్రతా కారణాల రీత్యా తిరిగి వస్తున్నప్పుడు పాత 'ఎయిర్ ఫోర్స్ వన్' విమానంలో ప్రయాణించాలని సీక్రెట్ సర్వీస్ అధికారులు ఆయనను కోరారు. ఈ ముప్పు ప్రత్యేకించి ఖతార్ విమానానికిమాత్రమే కాకుండా, అధ్యక్షుడితోపాటు ఆయన ప్రయాణించే ఏ విమానాన్నైనా టార్గెట్ చేసే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. అమెరికా ఇంటెలిజెన్స్ వర్గాల సూచన మేరకే ట్రంప్ చివరి నిమిషంలో విమానాన్ని మార్చారని సమాచారం.

మొదట్లో ఈ విమానం మార్పును వైట్ హౌస్ సాధారణ విషయంగానే పేర్కొంది. బ్రిటన్‌లోని అమెరికా సైనికులు.. కొత్త విమానాన్ని తిలకించేందుకే తానువిమానం మార్చినట్లు ట్రంప్ తెలిపారు. కానీ.. అసలు కారణం భద్రతా ప్రమాదాలేనని అధికారులు తరువాత స్పష్టం చేశారు. ఖతార్ బహుమతిగా ఇచ్చిన బోయింగ్ 747-8 విమానంలో పాత ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో ఉండే అధునాతన క్షిపణి రక్షణ వ్యవస్థలు లేవు.

ఈ నేపథ్యంలో ఈ విమానం భద్రతపై గతంలోనూ విమర్శలు వచ్చాయి. ఈ ఘటన తర్వాత ఈ విమానాన్ని మరింత అప్గ్రేడ్ చేసేందుకు త్వరలో సుమారు ఒక నెలపాటు సర్వీస్ నుంచి తప్పించనున్నట్లు వైట్ హౌస్ ప్రెస్ కార్యదర్శి కరోలిన్ లీవిట్ వెల్లడించారు. అమెరికా అగ్రనేతలకు ముప్పు తీవ్రత ఊహించని స్థాయిలో పెరిగిందని సీక్రెట్ సర్వీస్ డైరెక్టర్ సీన్ కుర్రాన్ పేర్కొన్నారు.

## సౌదీ రిఫైనరీపై హూతీల భీకర దాడి

ఓ వైపు అమెరికా-ఇరాన్ ఘర్షణలతో పశ్చిమాసియా ఉద్రిక్తతలు కొనసాగుతుంటే మరో వైపు సౌదీ అరేబియా-హూతీ తిరుగుబాటుదారులమధ్య దాడులు మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇరాన్ మద్దతు గల హూతీ తిరుగుబాటుదారులు ఎర్ర సముద్రంలో దిగ్బంధనాన్ని ప్రకటించారు. సౌదీ అరేబియాలోని అతి పెద్ద చమురు శుద్ధి కేంద్రాల్లో ఒకటైన అరామ్‌కో రిఫైనరీపై డ్రోన్ దాడి జరిపారు. రాస్ తనురాలోని ఈ రిఫైనరీని లక్ష్యం చేసుకున్నట్లు హూతీలు వెల్లడించారు. యెమెన్‌పై సౌదీ జరిపిన వైమానిక దాడులకు వ్యతిరేకంగా ప్రతిదాడులు చేసినట్లు వెల్లడించారు. యెమెన్‌పై దిగ్బంధనం ఎత్తివేసేవరకు ఎర్రసముద్రంలో నౌకలను అడ్డుకుంటామన్నారు.



దాడి కారణంగా చమురుశుద్ధి కేంద్రం వద్ద భారీగా మంటలు చెలరేగాయి. ఈ ఘటన నేపథ్యంలో రిఫైనరీని తాత్కాలికంగా మూసివేసినట్లు తెలిసింది. అయితే, ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చినట్లు సమాచారం. ఈ ఘటనలో ఆస్తి, ప్రాణనష్టం వివరాలు తెలియరాలేదు.

**చమురు రవాణాకు మరో ముప్పు..**

ఇప్పటికే అమెరికా-ఇరాన్ యుద్ధం కారణంగా చమురు ధరలు భగ్గుమంటున్నాయి. చమురు రవాణాకు కీలకమైన హర్ముజ్ జలసంధిలో నౌకల రవాణాను ఇరాన్ అడ్డుకోవడంతో ధరలు భారీగా పెరిగాయి. ఇప్పుడు సౌదీ అరేబియాకు చెందిన నౌకల రాకపోకలను అడ్డుకోవడానికి బాబ్ ఎల్-మాండెబ్ జలసంధిని మూసివేస్తామని హూతీ తిరుగుబాటుదారులు ప్రకటించడంతో.. చమురు రవాణా నౌకలకు మరిన్ని ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ఆ జలసంధి ఎర్ర సముద్రాన్ని.. గల్ఫ్ ఆఫ్ ఏడెన్‌తో కలిపే ఒక కీలకమైన నౌకా రవాణా మార్గం. ప్రపంచ వాణిజ్యంలో సుమారు 12 శాతం చమురు రవాణా ఇదే మార్గం గుండా వెళ్తుంది.



## నాసా చిత్రాల్లో భారత్ వెలుగులు

రాత్రివేళలో భారత్ ఎంత అద్భుతంగా దర్శనమిస్తుందో తెలిపే ఓవీడియోను నాసాకు చెందిన అంతరిక్ష కేంద్రం విడుదలచేసింది. ప్రకృతిసృష్టించే అందాలను రికార్డు చేసింది. భారత్‌తో పాటు శ్రీలంక తీర ప్రాంతాలను చూపిస్తున్న వీడియో ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతోంది. వీడియోలో అరేబియా సముద్రం నుంచి దక్షిణ భారత్,శ్రీలంక మీదుగా బంగాళాఖాతం వైపు ఐఎస్ఎస్ ప్రయాణిస్తోంది. ఆ సమయంలో మన్నార్ సింధుశాఖ, బంగాళాఖాతం తీరప్రాంతంపై ఉరుములు, మెరుపులతో కూడిన మేఘాలు వెలుగులతో దర్శనమిచ్చాయి. నగరాల వెలుగులు, ఆకాశంలో తుపాను మెరుపులు భారత్, శ్రీలంక తీరప్రాంతాల్లో మాయా ప్రపంచాన్ని సృష్టించాయి. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. భూమికి 400 కిలోమీటర్ల దూరంలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం ఉంటుంది.

## ఉక్రెయిన్‌లో భారత నౌకపై దాడి: ఇద్దరు గల్లంతు



ఉక్రెయిన్‌కు చెందిన ఒడెసా పోర్టు వద్ద భారతీయ నావికులున్న వాణిజ్యనౌకపై దాడి జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు సురక్షితంగా బయటపడగా, మరో ఇద్దరి జాడ తెలియరాలేదు. నల్ల సముద్రంలో ఒడెసా ఓడరేవు వద్ద 'ఎంవీ ఏజీఎన్ రాగ్నర్' మర్చంట్ నౌకపై గత శనివారం దాడి జరిగినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

ఈ ఘటనపై ఉక్రెయిన్‌లోని భారతీయ రాయబార కార్యాలయం స్పందించింది. దాడి జరిగిన సమయంలో నౌకలో నలుగురు భారతీయులు ఉన్నట్లు వెల్లడించింది. ఇద్దరు గల్లంతు అయ్యారని, మరో ఇద్దరు సురక్షితంగా ఉన్నట్లు తెలిపింది. గల్లంతైన సిబ్బంది కోసం విస్తృత గాలింపు చర్యలుచేపట్టినట్లు ఎంబసీ పేర్కొంది. ప్రస్తుతం సహాయక చర్యలుకొనసాగుతున్నట్లు వెల్లడించింది. ఇందుకోసం ఉక్రెయిన్అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితినినిశితంగా గమనిస్తున్నట్లు తెలిపింది.

## చైనాలో 'నౌల్' తుపాను బీభత్సం

చైనాలోని పలు ప్రాంతాల్లో భారీతుపాను 'నౌల్'బీభత్సం సృష్టిస్తోంది. దీంతో చైనా జాతీయ వాతావరణ కేంద్రం రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఈ అతితీవ్ర తుపాను ప్రభావం వల్ల దక్షిణ చైనాలో తీవ్ర స్థాయిలో గాలులు, భారీ వర్షాలు కురిశాయి. ఈ ప్రభావం ఎక్కువగా ఉన్న గ్వాంగ్డాంగ్ ప్రావిన్స్‌లో 3లక్షలకు పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వరదల తాకిడికి పదుల సంఖ్యలోనే ప్రజలు మృతి చెందారు. భారీ వర్షాలతో విమానాల రాకపోకలకు తీవ్రఅంతరాయం వాటిల్లింది. శనివారం 410కి పైగా విమానాలు..150 హై-స్పీడ్ రైలు సర్వీసులను రద్దుచేశారు. దీంతో వేలమంది ప్రయాణికులపై ప్రభావం పడింది. పొరుగున ఉన్న హాంకాంగ్‌పైనా ఇది విరుచుకుపడి విధ్వంసం సృష్టిస్తోంది. ఈ తుపాను గంటకు సుమారు 145 కిలోమీటర్ల వేగంతో వాయువ్య దిశగా కదులుతోంది. ఫలితంగా పెద్దఎత్తున చెట్లు కూలిపోయాయి. గ్వాంగ్డాంగ్ తీరాన్ని తాకడానికి ముందు ఇది మరింత బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. తీరాన్ని తాకిన తర్వాత ఉత్తర-వాయువ్య దిశగా ప్రయాణించి.. క్రమంగా బలహీనపడుతుందని పేర్కొంది. ఈ తుపాను కారణంగా తూర్పు తైవాన్‌లోని పలుప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది.



# హరారేలో టీమిండియా 'వైభవ'ం!

- 81 పరుగులతో చెలరేగిన సూర్యవంశీ
- మూడో టీ20లో 35 పరుగులతో భారత్ విజయం
- మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ క్లీన్‌స్వీప్




శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో టీమ్ ఇండియా తొలి టీ20 సిరీస్ సాధించింది.జింబాబ్వేపై మూడు టీ20ల సిరీస్‌ను భారత్ క్లీన్‌స్వీప్ చేసింది. హరారే వేదికగా జింబాబ్వేతో ఆదివారం జరిగిన మూడో టీ20లో టీమిండియా 35 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. 193 పరుగుల విజయం లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 157 పరుగులకే పరిమితమైంది. దీంతో మ్యాచ్ గెలిచిన భారత్ 3-0తో భారత్ సిరీస్‌నూ చేజిక్కించుకుంది. ఇంతకు ముందు ఇదే వేదికపై జరిగిన రెండు టీ 20 ల్లోనూ టీమిండియా ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే.

మూడో టీ 20లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో జింబాబ్వే 157/7 స్కోరుకు పరిమితమైంది. ర్యాన్ బర్ల్ (54 నాటౌట్: 43 బంతుల్లో 5 ఫోర్లు) ఒక్కడే రాణించాడు. వెస్లీ మధ్వీర (28), బెన్ కర్రాన్ (20), డియోన్ మైయర్స్ (19) రన్స్ చేశారు. మిగతా బ్యాటర్లెవరూ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేదు. భారత బౌలర్లలో మయాంక్ యాదవ్ 3. యశ్ ఠాకూర్ 2 వికెట్లు పడగొట్టారు. రవి బిష్ణోయ్, అశోక్ శర్మ చెరో వికెట్ తీశారు.

అంతకుముందు భారత్ బ్యాటింగ్‌లో వైభవ్ సూర్యవంశీ (81; 49 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సులు) అదరగొట్టాడు. ఇషాన్ కిషన్ (29; 26 బంతుల్లో), శ్రేయస్ అయ్యర్ (27; 18 బంతుల్లో), రింకు సింగ్ (25), తిలక్ వర్మ (11 నాటౌట్) పరుగులు చేశారు.

### అభిషేక్ చెత్త రికార్డ్

అభిషేక్ శర్మ మరోసారి (2) విఫలమయ్యాడు. వరుసగా మూడో మ్యాచ్‌లోనూ బ్లెసింగ్ ముజరబానీ బౌలింగ్‌లోనే అతడు ఔట్ కావటం గమనార్హం. సిరీస్‌లోని మూడు ఇన్నింగ్స్‌లో కలిపి అతడు చేసిన పరుగులు 11 మాత్రమే. మూడు మ్యాచ్‌ల్లోనూ అతడు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో అతి తక్కువ పరుగులు చేసిన భారత్ టాప్ బ్యాటర్‌గా అతడు చెత్త రికార్డు తన పేరిట నమోదు చేసుకున్నాడు. ఇంతకు ముందు ఈ చెత్త రికార్డు శ్రేయస్ అయ్యర్ (2019, వెస్టిండీస్ టూర్, మూడు టీ 20ల సిరీస్, 14 పరుగులు) పేరిట ఉండేది.

### ఆచితూచి ఆడిన వైభవ్

కాగా ఈ మ్యాచ్‌లో తన సహజ శైలికి విరుద్ధంగా ఆచితూచి బ్యాటింగ్ చేసిన వైభవ్.. 31 బంతుల్లో తన రెండో హాఫ్ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. అర్ధశతకం పూర్తి చేసుకున్న తర్వాత వైభవ్ తన బ్యాటింగ్‌లో దూకుడు పెంచాడు. దీంతో అతడు తొలి అంతర్జాతీయ సెంచరీ సాధిస్తాడని భావించారు. కానీ స్పిన్నర్ మాధవిరే బౌలింగ్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించి ఔటయ్యాడు. మొత్తంగా 49 బంతులు ఎదుర్కొన్న సూర్యవంశీ.. 8 ఫోర్లు, 4 సిక్స్‌లతో 81 పరుగులు చేశాడు. కాగా తొలి టీ20లో వైభవ్ మెరుపు హాఫ్ సెంచరీ సాధించిన సంగతి తెలిసిందే.

జింబాబ్వే బౌలర్లలో బ్రాడ్ ఎవాన్స్ 2, సికిందర్ రజా, వెస్లీ మధ్వీర, ముజరబాని ఒక్కో వికెట్ పడగొట్టారు.

## కామన్వెల్త్ క్రీడల్లో భారత్‌కు తొలి స్వర్ణం

**- వరుసగా మూడో గోల్డ్‌తో మీరాబాయి చాను హ్యాట్రిక్**




గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్-2026లో భారత్‌కు తొలి స్వర్ణ పతకం దక్కింది. 48 కిలోల విభాగంలో మహిళల వెయిట్ లిఫ్టింగ్ పోటీలో మీరాబాయి చాను ఆదివారం పసిడి పతకం సాధించింది. 190 కేజీల బరువు ఎత్తి స్వర్ణ పతకం సొంతం చేసుకుంది. నైజీరియాకు చెందిన రూత్ అసుక్వో న్యోంగ్ (168 కేజీలు) రజతం, మలేసియాకు చెందిన ఐరీన్ జేన్ హెన్రీ (167 కేజీలు) కాంస్య పతకాలు సాధించారు. స్నాచ్‌లో తొలి ప్రయత్నంలో విఫలమైన చాను రెండో ప్రయత్నంలో 82 బరువు ఎత్తింది.మూడో ప్రయత్నం లో 85 కిలోల బరువు ఎత్తి కామన్‌వెల్త్ స్నాచ్ విభాగంలో సరికొత్త రికార్డు నెలకొల్పింది. క్లీన్ అండ్ జర్క్ లోనూ మొదటి ప్రయత్నంలో మీరాబాయి విఫల మైంది. రెండో ప్రయత్నంలో 105 కేజీలు ఎత్తి సరికొత్త రికార్డుసృష్టించింది. మొత్తం గా ఆమె ఎత్తిన 190 కేజీల బరువు కూడా కామన్‌వెల్త్ క్రీడల్లో కొత్త రికార్డే.

కామన్వెల్త్ క్రీడల్లో మీరాబాయికిది వరుసగా మూడోసారి గోల్డ్ మెడల్ కావడం విశేషం. 2018 (గోల్డ్ కోస్ట్), 2022 (బర్మింగ్‌హామ్)లోనూ ఆమె స్వర్ణ పతకం గెలుచుకుంది. రెజ్లర్లు సుశీల్ కుమార్ (2010, 2014, 2018), వినేష్ ఫొగాట్ (2014, 2018, 2022) తరువాత కామన్ వెల్త్ క్రీడల్లో హ్యాట్రిక్ గోల్డ్ మెడల్స్ సాధించిన మూడో భారత అథ్లెట్‌గా చాను రికార్డు సృష్టించింది.

## ప్రపంచ జూనియర్ స్క్వాష్ ఛాంపియన్ అనాహత్

**- ప్రధాని మోదీ అభినందనలు**




ప్రపంచ జూనియర్ స్క్వాష్ ఛాంపియన్‌గా నిలిచిన భారత యువ సంచలనం అనాహత్ సింగ్‌ను ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. ఈ మేరకు ఆదివారం ఎక్స్ వేదికగా ప్రశంసించారు. అనాహత్ విజయం దేశానికి గర్వకారణ మన్నారు. ఈ ఘనత భారత స్క్వాష్ చరిత్ర లో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. కొత్తతరం క్రీడాకారులకు ఈ విజయం స్ఫూర్తిగా నిలుస్తుందని.. యువతలో స్క్వాష్ క్రీడపై ఆసక్తిని మరింత పెంచుతుందని ప్రధాని మోదీ తన సందేశంలో తెలిపారు.

ప్రపంచ జూనియర్ స్క్వాష్ చాంపియన్ షిప్ 2026 టైటిల్‌ను గెలిచిన అనాహత్... ఈ టైటిల్ గెలిచిన తొలి భారతీయ క్రీడాకారిణిగా రికార్డు నెలకొల్పిన సంగతి తెలిసిందే. ప్రపంచ ర్యాంకింగ్స్ లో 20వ స్థానంలో ఉన్న అనాహత్.. రుకాయ సాలెమ్ (ఈజిప్ట్)ను ఓడించి టైటిల్ నెగ్గింది. ఈ టోర్నీలో పతకం సాధించడం అనాహత్‌కు ఇది వరుసగా రెండోసారి. నిరుడు కాంస్యం నెగ్గిన ఆమె ఈసారి స్వర్ణం చేజిక్కించుకుంది. 18 ఏళ్ల ఈ యువ క్రీడాకారిణి ఇప్పటికే ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకుంది.

2022 బర్మింగ్‌హామ్ కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ తరపున పాల్గొన్న అత్యంత పిన్నవయస్కురాలిగా (14 ఏళ్ళ) రికార్డు సృష్టించింది. అదే ఏడాది ఆసియా క్రీడల్లో రెండు కాంస్య పతకాలు (మహిళ టీమ్, మిక్స్‌డ్ డబుల్స్) గెలుచుకుంది. సీనియర్ జాతీయ స్క్వాష్ ఛాంపియన్ షిప్‌లో 2023 నుంచి వరుసగా మూడేళ్లపాటు విజేతగా నిలిచింది. అనాహత్ సింగ్ 2008 మార్చి 13న ఢిల్లీలో జన్మించింది. ఒలింపిక్ విజేత పి.వి. సింధు ఆమెకు స్ఫూర్తి. తొలుత బ్యాడ్మింటన్ ఆడిన అనాహత్.. తన సోదరి అమీరాను చూసి స్క్వాష్ వైపు ఆకర్షితురాలైంది. 10 ఏళ్ల వయసులోనే దీనిని ప్రొఫెషనల్ గేమ్ గా ఎంచుకుంది. 2028 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్ గేమ్స్ తొలిసారిగా స్క్వాష్‌ను చేర్చారు. అందులో ఆడి భారత్‌కు బంగారు పతకం తీసుకురావడమే తన లక్ష్యమని అనాహత్ చెబుతోంది.

## వన్డే ప్రపంచకప్‌లో భువీని ఆడించండి..




దక్షిణాఫ్రికా, జింబాబ్వే వేదికలుగా జరగనున్న వన్డే ప్రపంచకప్-2026 కోసం టీమిండియా తమ సన్నహకాలను ప్రారంభించింది. ఈ మెగా టోర్నీ కోసం పటిష్టమైన జట్టును సిద్ధం చేయాలని బీసీసీఐ భావిస్తోంది. ఈ నేపథ్యంలో సెలక్టర్లకు భారత దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక సూచనలు చేశాడు.

టీమ్ ఇండియాలో నాణ్యమైన సీమర్ల కొరత ఉందని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. ఈ క్రమంలో వెటరన్ పేసర్ భువనేశ్వర్ కుమార్ ను జట్టులోకి తీసుకునే విషయాన్ని బీసీసీఐ పరిశీలించాలని సూచించాడు. ఆర్సీబీ వరుసగా ఐపీఎల్ టైటిల్స్ గెలుచుకోవడంలోనూ అతడి పాత్ర ఉందని గుర్తు చేశాడు.

భువనేశ్వర్ గత నాలుగేళ్లగా జాతీయ జట్టుకు దూరంగా ఉన్నాడు. ప్రస్తుతం ఐపీఎల్‌తో పాటు దేశవాళీ టీ20 క్రికెట్ లీగ్స్ లో మాత్రమే ఆడుతున్నాడు. అయితే భువీలో ఏ మాత్రం జోరు తగ్గలేదు. పూర్తి ఫిట్‌నెస్‌తో ఉండి తన స్వింగ్ బౌలింగ్‌తో ప్రత్యర్థులను ముప్పుతిప్పలు పెడుతున్నాడు. వరుసగా రెండు ఐపీఎల్ సీజన్లలోనూ ఆర్సీబీ తరపున అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. దీంతో అతడిని తిరిగి జట్టులోకి తీసుకోవాలని చాలా మంది మాజీలు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే అశ్విన్ కూడా భువి తిరిగి పునరాగమనం చేస్తే చూడాలని ఉందన్నాడు. భువనేశ్వర్ కుమార్ రీఎంట్రీ గురించి సెలక్షన్ కమిటీ ఆలోచించాలి. ప్రస్తుతం భారత జట్టు ఫాస్ట్ బౌలింగ్ విభాగం అంత పటిష్టంగా లేదు. కాబట్టి జట్టుకు భువీ అవసరముందని అనిపిస్తోంది. అయితే మహ్మద్ షమీని జట్టులోకి తీసుకోవాలని కొంతమంది సలహా ఇస్తున్నారు. కానీ షమీకి, భువీకి ఒక తేడా ఉంది. భువనేశ్వర్ వరుసగా రెండు సీజన్ల పాటు ఐపీఎల్ ఆడినప్పటికి పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడు. కానీ షమీ మాత్రం ఫిట్‌నెస్ పరంగా కాస్త ఇబ్బందులను ఎదుర్కొన్నాడు.

అంతేకాకుండా భువనేశ్వర్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఆర్సీబీ వరుసగా రెండు టైటిల్స్ గెలవడంలో అతడు కీలక పాత్ర పోషించాడు. అయితే వెంటనే అతడిని జట్టులోకి తీసుకోమని నేను చెప్పడం లేదు. కానీ ఓ అవకాశమిచ్చి ఇచ్చి చూడండి. రాణించగలిగితే అతడిని జట్టులో కొనసాగించండి. అతడు పవర్ ప్లే తో పాటు డెత్ ఓవర్లలోనూ అద్భుతంగా బౌలింగ్ చేయగలడు. లోయర్ ఆర్డర్‌లో అవసరమైతే బ్యాట్‌తోనూ రాణించే సత్తా కూడా భువీకి ఉందని అశ్విన్ తన యూట్యూబ్ ఛానల్లో పేర్కొన్నాడు.

చైతన్య రథం
సినిమా
సోమవారం 27 జూలై 2026 X

# అక్టోబర్ 16న ధనుష్ 'ఓం'




జాతీయ అవార్డు గ్రహీత ధనుష్ ప్రధాన పాత్రలో, సాయి పల్లవి, శ్రీలీల కథానాయికలుగా తెరకెక్కుతున్న చిత్రం 'ఓం'. కీలక పాత్రలో మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి నటిస్తున్నారు. ఆర్ టెక్ స్టూడియోస్, వండర్‌బార్ ఫిలిమ్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. 'అమరన్' లాంటి బ్లాక్ బస్టర్ సక్సెస్ తర్వాత రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందుతోంది. ఈ సందర్భంగా వండర్‌బార్ ఫిలిమ్స్' ప్రతినిధి శ్రేయస్ మాట్లాడుతూ 'ధనుష్ కెరీర్ లో అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రాలలో ఇది కూడా ఒకటి. ఆర్ టెక్ స్టూడియోస్‌తో కలిసి పనిచేయడం నాకు చాలా సంతోషంగా ఉంది. తమిళంలో వారికి ఇదే మొదటి చిత్రం. మా జర్నీ ఇలానే కొనసాగుతుందని ఆశిస్తున్నాను. ఈ సినిమా టీజర్, ఇతర అప్‌డేట్స్ అందరినీ అలరిస్తాయని ఆశిస్తున్నాను. అక్టోబర్ 16న ఈ మూవీని విడుదల చేస్తున్నాం' అని తెలిపారు.

రాజ్‌కుమార్ పెరియసామి మాట్లాడుతూ ఈ చిత్రానికి 'ఓం..చాప్టర్ 1' అని పేరు పెట్టాము. ఇది కేవలం ఆధ్యాత్మికమైన శీర్షిక మాత్రమే కాదు, అనేక అర్థాలను ఇమిడ్చుకున్న ఒక ప్రత్యేకమైన టైటిల్ ఇది. ఇందులో ఎన్నో ఆసక్తికరమైన అంశాలు, వివిధ కోణాలు ఉన్నాయి. మొదటి షెడ్యూల్ వరకు అన్నీ విజయవంతంగా పూర్తయ్యాయి. సెట్‌లో టీమ్ కష్టం చూస్తుంటే ఇది ప్రతీ ఒక్కరూ దీనిని తమ సొంత ప్రాజెక్ట్‌లాగా భావిస్తున్నారనిపిస్తోంది. నిర్మాతల సహకారం మరువలేనిది. మమ్ముట్టి, సాయి పల్లవి, శ్రీలీల, ఇంద్రన్ అనేకమంది ప్రతిభావంతులైన నటులు ఈ చిత్రంలో భాగమయ్యారు. అందరి కృషి ఫలితంగా ఈ చిత్రం అద్భుతంగా రూపుదిద్దుకుంటోంది. రాబోయే రోజుల్లో ఈ చిత్రానికి సంబంధించిన టీజర్, ప్రధాన పాత్రల పరిచయ టీజర్లు, ప్రధాన ట్రైలర్ విడుదల కానున్నాయి. అక్టోబర్ 16న ఈ సినిమా విడుదల కానుందన్నారు. ఈ చిత్రానికి మ్యూజికల్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. షూటింగ్ మొదటి షెడ్యూల్ ఇప్పటికే పూర్తవగా, తదుపరి నిర్మాణ దశల పనులు వేగంగా సాగుతున్నాయి.

# మహిళా దర్శకుల సంఖ్య పెరగాలి



వెండితెరపై మహిళా పాత్రల్లో నిజమైన మార్పు రావాలంటే కేవలం నటీ మణులు మారితే సరిపోదని, సినీ పరిశ్రమలోని ఇతర విభాగాల్లో కూడా మహిళల సంఖ్య పెరగాలని నటి మాళవిక మోహనన్ అన్నారు. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా.. హాలీవుడ్ యాక్షన్ చిత్రం 'కిల్ బిల్' తరహాలో నటించాలన్న తన కలను ఆమె తాజాగా బయట పెట్టారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ పలు ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. కమర్షియల్ సినిమాల్లో మహిళలకు విభిన్నమైన పాత్రలు రాక పోవడానికి ప్రధాన కారణాన్ని పేర్కొన్నారు. వాస్తవానికి సినీ పరిశ్రమలో మహిళా దర్శకులు, రచయిత్రులు చాలా తక్కువ.వేళ్ళ మీద లెక్కపెట్టొచ్చు. సినిమాల్లో మహిళల ప్రాతినిధ్యం మరింత పెరగాల్సిన అవ సరం ఉంది. మహిళా దర్శకులు పెరిగి నప్పుడే, అద్భుతమైన యాక్షన్ పాత్రలు పుట్టు కొస్తాయి. అప్పుడు మన దేశంలో నూ 'కిల్ బిల్' లాంటి సినిమాలు వస్తాయి. మహిళల కోణంలో సాగే కథలకు కిరణ్ రావ్ దర్శకత్వం వహించిన 'లాపతా లేడీస్' ఓ చక్కటి ఉదా హరణ. ఆ సినిమాతోపాటు, అందు లోని మహిళా పాత్రలను తీర్చిదిద్దిన విధానం నన్ను బాగా ఆకట్టుకుంది. మహిళా దర్శకురాలి కోణంలో ఆ పాత్రలను చూడడం ఎంతో సంతోషం గా ఉంది" అని ఆమె పేర్కొన్నారు.

ప్రస్తుతం, మాళవిక మోహనన్ ఆసక్తికరమైన ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. హీరో కార్తీ సరసన 'సర్దార్ 2'లో నటిస్తున్నారు. ఈ సినిమా సెప్టెంబర్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే విజయ్ సేతుపతితో కలిసి 'పాకెట్ నావెల్' అనే సినిమాలోనూ ఆమె సందడి చేయనున్నారు.





# ఆల్ ది బెస్ట్..!

*'శ్రీనివాస మంగాపురం' బృందానికి మహేశ్ శుభాకాంక్షలు*

అగ్ర నటుడు మహేశ్ బాబు 'శ్రీనివాస మంగాపురం' చిత్రబృందానికి ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. సూపర్ స్టార్ కృష్ణ మనవడు జయకృష్ణ 'శ్రీనివాస మంగాపురం' చిత్రంతో హీరోగా పరిచయమవుతున్న సంగతి తెలిసిందే! రషా తడానీ కథానాయిక. అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తుండగా పి.కిరణ్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు పొందిన హీరోలను వెండితెరకు పరిచయం చేసిన నిర్మాత అశ్వినీదత్ ఈ సినిమాతో జయకృష్ణని హీరోగా తెరపైకి తీసుకొస్తుండటంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ నెల 30 ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో భారీగా ప్రీ రిలీజ్ ఈవెంట్ ప్లాన్ చేశారు. దీనికి మహేశ్‌బాబును మహేశ్‌బాబును గెస్ట్‌గా ఆహ్వానించాలని ప్లాన్ చేశారు. 'ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు బాబాయ్ అతిథిగా వస్తారని' హీరో జయకృష్ణ కూడా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అయితే తాజా సమాచారం ప్రకారం మహేశ్ ఈవెంట్‌కు రావడం లేదని తెలిసింది. అయితే మహేశ్ ఈ వేడుకకు రాకపోవడానికి కారణం రాజమౌళి అనుమతి దక్కలేదని చెబుతున్నారు. వారణాసి సినిమా కోసం హైదరాబాద్ వేసిన సెట్‌లో మహేశ్‌పై కీలక సన్నివేశాల చిత్రీకరణ చేస్తున్నారు. అందుకే ఈ మహేశ్ ఈ వేడుకకు రావడం లేదని కూడా తెలుస్తోంది.

ఈ మేరకు జయకృష్ణ, శ్రీనివాస మంగాపురం' టీమ్‌కు శుభాకాంక్షలు చెబుతూ ఆదివారం మహేశ్ ఒక వీడియో విడుదల చేశారు. 'మా రమేశ్ అన్న వాళ్ల అబ్బాయి జయకృష్ణ హీరోగా ఎంట్రీ ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది. ఇది మా కుటుంబానికి చాలా సంతోషకరమైన విషయం. ఇప్పటి వరకు చూసిన టీజర్, సాంగ్స్, చాలా బావున్నాయి. ఆన్ స్క్రీన్ జయకృష్ణ, రషా తడానీ చాలా ప్రామిసింగ్‌గా కనిపిస్తున్నారు. ఈ క్రెడిట్ అంతా అజయ్ భూపతికే దక్కుతుంది. ఈ నెల 30 సినిమా విడుదల కానుంది. నా మొదటి సినిమా 'రాజ కుమారుడు' విడుదలైన రోజు ఇది. ఇదంతా అశ్వినీదత్ ప్లానింగ్. ఇలాంటి విషయాల్లో ఆయన చాలా పకడ్బందీగా ఉంటారు. నేను, రామ్‌చరణ్, అల్లు అర్జున్ వంటి వారంతా ఆయన బ్యానర్ ద్వారానే హీరోలుగా పరిచయమయ్యాం. ఇదే బ్యానర్‌లో లాంచ్ అవుతున్న జయకృష్ణకు కూడా నాన్న అభిమానులు, నా అభిమానుల సపోర్ట్‌తో మంచి భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నా' అని మహేశ్‌బాబు వీడియోలో పేర్కొన్నారు.

# ఆత్మకథ రాస్తున్న రజనీ?



భారతీయ చలనచిత్ర పరిశ్రమలో తిరుగులేని సూపర్‌స్టార్‌గా వెలుగొందు తున్న నటుడు రజనీకాంత్ తన జీవిత ప్రయాణాన్ని అభిమానులతో పంచుకోవ డానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఆయన స్వయంగా తన ఆత్మకథ రాసే పనిలో నిమగ్నమయ్యారని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. సాధారణ బస్ కండక్టర్ స్థాయి నుంచి భారతీయ సినిమాలో అగ్రకథానాయకుడిగా ఎదిగిన క్రమం, జీవితంలో ఎదుర్కొన్న ఒడిదొడు కులు, సవాళ్లతో పాటు తన వ్యక్తిగత అనుభవాలన్నింటినీ ఈ పుస్తకంలో పొందుపరచనున్నట్లు సమాచారం.

ఇక కేవలం పుస్తకం రాయడమే కాకుండా, ఈ ఆత్మకథను ఒక భారీ బయోపిక్ సినిమాగా తెరకెక్కించే దిశగా కూడా రజనీకాంత్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఆలోచనపై ఆయన ఇప్పటికే తనకు అత్యంత సన్నిహితులైన ప్రముఖులతో చర్చలు జరిపారని సమాచారం. అయితే దీనిపై రజనీకాంత్ బృందం, పిఆర్ టీమ్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోయినప్పటికీ, త్వరలోనే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు బయటకు వచ్చే అవకాశముందని ప్రచారం సాగుతోంది. ఈ వార్త తెలియడంతో రజనీ పాత్రలో ఏ హీరో నటిస్తే బావుంటుందనే చర్చలు కూడా మొదలయ్యాయి.

ప్రస్తుతం రజనీకాంత్ వరుస భారీ సినిమాలతో పూర్తి బిజీగా ఉన్నారు. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ జైలర్ 2 అక్టోబర్ 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీనితో పాటు ధర్మన్ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ రెండు కాకుండా కమల్ హాసన్ బ్యానర్‌లో ఒక సినిమా.. కమల్‌తో కలిసి మరో సినిమా సెట్స్ మీదకు వెళ్లనున్నాయి.

# నయన్..స్మోకింగ్ సీన్‌పై సోషల్ మీడియాలో రచ్చ

పాన్ ఇండియా రాకింగ్ స్టార్ యష్ హీరోగా, గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో రూపొందుతున్న అత్యంత భారీ చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్'. విడుదలకు ముందే వరుస వివాదాలతో వార్తల్లో నిలుస్తోంది. తాజాగా విడుదలైన 'మనసాగదే' పాటలో నయనతార సిగరెట్ తాగుతూ కనిపించిన సన్నివేశం సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ పాటలో యష్, తారా సుతారియా మధ్య రొమాంటిక్ సన్నివేశాల కన్నా నయనతార సిగరెట్ తాగే సీన్ ఎక్కువ వైరల్ అవుతోంది. సాంగ్ మధ్యలో యష్ సిగరెట్ ఆఫర్ చేయగా నయన్ ఆ సిగరెట్ తీసుకుని కాల్చుతుంది. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో నయన్ పోషిస్తున్న గంగ పాత్ర డిమాండ్ మేరకే దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ ఈ సీన్ తెరకెక్కించినట్లు భావిస్తున్నారు. మరికొందరు నయనతారలాంటి స్టార్ ఇలాంటి సన్నివేశాల్లో కనిపించడం సరైంది కాదని విమర్శిస్తున్నారు. లేడీ సూపర్ స్టార్‌గా గుర్తింపు పొందిన నయనతార కెరీర్ ప్రారంభంలో 'బిల్లా -2' వంటి చిత్రాల్లో బోల్డ్ లుక్‌తో పాటు స్మోకింగ్ సన్నివేశాల్లో కనిపించారు. అయితే ఆ తర్వాత ఎక్కువగా మహిళా ప్రాధాన్యత ఉన్న హోమ్లీ పాత్రలను మాత్రమే ఎంచుకుంటూ వచ్చారు. ముఖ్యంగా వివాహం తర్వాత, ఇద్దరు పిల్లలకు తల్లైన తర్వాత ఇలాంటి బోల్డ్ సన్నివేశాలకు దూరంగా ఉన్న నయనతార, ఇప్పుడు మళ్లీ స్మోకింగ్ సీన్‌లో కనిపించడంతో అభిమానులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

ఇంతకూ ముందు విడుదలైన 'తబాహీ' పాటలో కూడా బోల్డ్ దృశ్యాలు చర్చకు దారితీయగా, ఇప్పుడు 'మనసాగదే' పాటలోని ఈ స్మోకింగ్ షాట్ మరోసారి 'టాక్సిక్' సినిమాను వార్తల్లో నిలిపింది. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

